1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

బుధవారం సెప్టెంబర్ 18, 2024



తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ ఆఫీసులో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ మంగళవారం కోర్ర రాజు అధ్యక్షతన జరిగింది. వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4200మంది ప్రజలు, కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారని, ఫలితంగా 3000 గ్రామాలు 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని అన్నారు. కుల మతాలకు అతీతంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతంగ పోరాటమని అన్నారు. నేడు బీజేపీ ఈ పోరాటాన్ని వక్రీకరించి విమోచన దినమని, ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు జరిగిన పోరాటంగా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం కమ్యూనిస్టుల ఘనతేనని అన్నారు. నేటికీ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశాన్ని అప్పజెప్పే పనిని మానుకోవాలని ఎన్నికల ముందు పాలక పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ములుగు మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, వెంకటాపురం మండల కార్యదర్శి, అల్వాల ఐలయ్య, సిపిఎం పార్టీ నాయకులు జన్ను దేవేందర్, భూక్యా రూప్ సింగ్, పాయం ఫాతిమా, కలువల రవీందర్, రెంటాల బిక్షపతి, సాంబయ్య, రెడ్డి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సీతారాం ఏచూరి సంతాప సభ

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీతారాం ఏచూరి సంతాప సభ మంగళవారం మండలంలోని పస్రా సీపీఐ(ఎం) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో నాయకులు మాట్లాడారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి ఎదిగిన తీరును సాధించిన విజయాలను క్రమశిక్షణను పార్టీని నడిపిన తీరును ప్రశంసించారు. పార్టీ కొరకు ఏచూరి చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబాశివ, పొదిల్ల చిట్టిబాబు, కొప్పుల రఘుపతి, రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్, రాజేష్, చిరంజీవి పాల్గొన్నారు.



మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ - పర్వతగిరి

మహిళా సంక్షేమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో మంగళవారం వరంగల్ డిఆర్డిఏ ఆధ్వర్యంలో కావేరి గ్రామైక్య సంఘం ఆర్థిక సహకారంతో మణికంఠ సంఘం సభ్యులు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన ఇందిరా మొబైల్ క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతితో పాటు సాధికార సాధించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో డిఆర్డిఎ-సెర్ప్ ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, ఏపిఎం వేణు, సీసీ గోలి కొమురయ్య, గ్రామ, మండల సమైక్య ప్రతినిధులు అరుణ, సునీత, స్వప్న, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటీసీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివోఏలు తక్కలపల్లి శోభ, కత్తి స్రవంతి, పద్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

వినోద్ కుమార్‌ను ప్రశంసించిన ఎమ్మెల్యే

పర్వతగిరి మండల పరిధి మాల్యాతండా (పంచరాయి) తండాకు చెందిన బానోతు వినోద్ కుమార్ అంతర్జాతీయ స్థాయి సౌత్ ఏషియన్ అట్లాంటిక్ ఛాంపియన్షిప్(జూ) పోటీలో 800 మీటర్ల బాలుర విభాగంలో 1 నిమిషంలో 50.7 సెకండ్లలో పూర్తి చేసుకొని సిల్వర్ మెడల్ సాధించాడు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆయన నివాసంలో బానోతు వినోద్ కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయస్థాయిలో జరిగిన పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని బంగారు పథకాలను సాధించడం ఉమ్మడి వరంగల్ జిల్లాకే గర్వకారణమన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన వినోద్‌కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లి తగిన పారితోషకం, ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బానోతు వినోద్ కుమార్ ఇంతటి ప్రతిభ కనబరిచేందుకు కృషి చేసిన అట్లాంటిక్ చీఫ్ కోచ్ నాగపురి రమేష్‌కు, వినోద్ తల్లిదండ్రులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మాజీ జెడ్పీటీసీ బానోత్ సింగిలాల్, గ్రామ అధ్యక్షుడు భూక్యా శ్రీను, బూత్ కన్వీనర్ శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంను పరిశీలన

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని బుధరావుపేట, ధర్మరావు పేట గ్రామాలలో చేపట్టిన స్వచ్ఛతాహిసేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నర్సంపేట డివిజనల్ పంచాయతీ అధికారి కుంట రాజీవ్ కుమార్ పరిశీలించారు. గ్రామాలు పచ్చతనంగా పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో అందరూ ఉత్సా హంగా పాల్గొనేలా అవగాహన కల్పించాలని అన్నారు. పనులను ఏరోజు కారోజు క్రమం తప్పకుండా చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే తప్ప సీజనల్ వ్యాధులను అరికట్ట లేమని అన్నారు. అనంతరం ధర్మరావుపేట గ్రామపంచాయతీని సంద ర్శించి రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు దోమల రజిత, నరహరి అనిత, పలువురు గ్రామ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ - పర్వతగిరి



వరంగల్ జిల్లా బిసి సంక్షేమశాఖ కార్యాలయంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ పుష్పలత, ఇతర అధికారులు, వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ మాత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు కలకొండ దేవేంద్రా చారి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ అలుగోజు కష్ణమూర్తి, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు ఉల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ వరంగల్

2023 డిసెంబర్ 7న కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజానీకం ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమం వైపు పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వరంగల్ ఓసిటి ఎదురుగా ఐడీఓసి మైదానంలో ప్రజా పాలన దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. 350 గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయని, దాదాపు 2 లక్షలమంది ప్రభావితం అయ్యారని, 31మంది మృతి చెందారన్నారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత తగ్గించగలిగామని అన్నారు. మృతిచెందిన కుటుంబాలకు రూ.5లక్షలతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందించామన్నారు. వరద బాధిత కుటుంబాలకు రూ.16,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ముం పునకు గురైన ప్రతి ఎకరానికి రూ.10,000 నష్ట పరి హారాన్ని ఇస్తున్నామన్నా రు. ఇల్లు కూలిపోయిన దెబ్బతిన్న వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. సర్కారు ఆస్తులను పరిరక్షణతో పాటు విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సేవలను కూడా అందించే బాధ్యత హైడ్రాకు అప్పగించామన్నారు. చెరువులను ఆక్రమించిన వారిపై ఉక్కుపాదం మోపుతుందని అన్నారు. ఇప్పటివరకు 262 అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేసిందని, ఫలితంగా 112 ఎకరాల పైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. హైదరాబాదులోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ భూము లను చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. రూ.80కోట్ల తో వరంగల్‌లో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కా ర్యాలయంలో సముదాయ భవనం పనులు పూర్తి చేస్తామ న్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పనులను అన్ని హం గులతో త్వరలో పూర్తి చేస్తామన్నారు. 2050వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని వరంగల్‌నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం అ న్నారు.

ఫార్మసిటీ ఐటీ సర్వీసెస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూ నిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్ట్, లాజిస్టిక్స్ పార్క్, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను తయారు చేస్తున్నా మని అన్నారు. వరంగల్ నగరంలో ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను యుద్ధ ప్రాతి పదికన చేపడుతున్నామన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మా ణానికి కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు పేరుతో నూతన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారం భించామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 35 00 ఇండ్ల చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలో 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. అంగన్ వాడీలను ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చబోతున్నామని అన్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రస్తుత సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించామని అన్నారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. ధరణి లోపభూయిష్టంతో పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారానికి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురాబోతున్నామని అన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖిలా వరంగల్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమ రవీరులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు. వరంగల్ ఓసిటీ ఎదురుగా ఐడిఓసి మైదానంలో జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు. అలాగే వరంగల్ బస్ స్టాండ్ సమీపంలో ఏస్ఎస్ఎం జంక్షన్ వద్ద బల్దియా స్మార్ట్ సిటీ నిధులు రూ.60 లక్షలతో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యా వరణ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ప్రారంభించారు. అలాగే వరంగల్ ఎంజీఎం హాస్పటల్‌లో ఎస్‌డిపి(సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్) సెంటర్ ను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్లేట్ లెట్స్ ను సేకరించే విధానాన్నివైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం లోనీ వివిధ విభాగాలను పర్యవేక్షించారు. అలాగే కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి నూతన వార్డులను ప్రారంభించారు. కేఎంసీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి సం బంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరంచారు.

వారివెంట వరంగల్ ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్దన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలె క్టర్ డాక్టర్ సత్య శారద, కమీషనర్ డా అశ్విని తానాజీ వా కడే, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరమణరెడ్డి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్‌కుమార్, కావేటి కవిత, ఉమా దామోదర్ యాదవ్, ఓని స్వర్ణలత, ప్రవీణ్ ముష్కమల్ల అరుణ, గుండు చందన, పోశాల పద్మ, భోగి సువర్ణ తో పాటు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రాచరిక పరిపాలన నుంచి ప్రజా స్వామ్య దశలోకి

పరివర్తన చెందిందిన రోజు సెప్టెంబర్ 17

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ -ములుగు



జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. చరిత్రలో 1948 సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందన్నారు. 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని అన్నారు. భారతదేశ నిర్మాణంలో తెలంగాణ ప్రజలు భాగం పంచుకుని 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేఛ పొందడం కోసం ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటిపోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందామన్నారు. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజి, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దామన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు మంత్రి ప్రశంస పత్రాలతో పాటు శాలువులతో సత్కరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి షభరిష్, అదనపు







కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ సత్యాపాల్‌రెడ్డి, పుర ప్రముఖులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనలో పోలీసుల అత్యుత్సాహం

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ నగరం ఎంజీఎంలో ఎస్‌డీపీ(సింగిల్ డోనార్ ప్లేట్ లెట్స్) కేంద్రం ను సోమవారం వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు మంత్రి కొండ సురేఖ ప్రారంభించడానికి వచ్చారు. వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయం, బట్టల బజార్ వెళ్ళే వైపు ఉన్న రహదారి ఎదుట గేట్ వద్ద పోలీసులు ఎంజిఎంకు వచ్చే రోగులను ఆపే ప్రయత్నం చేశారు. దీంతో రోగులకు, పోలీసులకు మధ్య వాగ్వా దం చోటు చేసుకుంది. ఔట్ పేషెంట్ విభాగంలోకి ఎందుకు పంపడం లేదని,ఒపి చూసే సమయం అయ్యిపోతున్నదనీ, జ్వరాల బారిన పడి సుదూర ప్రాంతాల నుంచి వచ్చినమని పంపు మని రోగుల ఎంత మొరపెట్టుకున్నా పోలీసులు ససేమిరా అంటూ విన లేదు. మంత్రి కాన్వాయ్‌కి ఎదురుగా అడ్డగిస్తమని రోగులు పెద్దఎత్తున అనడంతో అక్కడ ఉన్న ఒక ఏఎస్ఐ చొరవ తీసుకుని అక్కడ ఉన్న రోగులను మంత్రి వచ్చే లోపు త్వరగా పంపడంతో అంతటితో గొడవ సద్దుమనిగింది.

'ఆచారి జీవితం ఆదర్శనీయం'

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్ ప్రాంతానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బోలుగోడు ఆచారి జీవితం అందరికీ ఆదర్శనీయమని 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. సెప్టెంబర్ 17సందర్భంగా మంగళవారం తూర్పు కోటలో ఆచారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, ప్రొఫెసర్ మంద శ్రీనివాస్ లు హాజరై జెండా ఆవిష్క రించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగడ్డ కిలా వరంగల్‌లో నాడు ప్రతి ఇంటికి ఒక ఉద్యమకారుడు ఉండేవారని వారిలో బోలుగొద్దు ఆచారి, బత్తిని మొగిలయ్య, రామస్వామి, కొమ్మలు, మల్లయ్య, తదితరులు నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులను శాలువతో సత్కరించారు.కార్యక్రమంలో ఆచారి కుటుంబ సభ్యులు శ్రీనివాస్, అరుణ్, అమత్, వర్మ స్థానిక పెద్దలు కందిమల్ల మహేష్, చందర్, కేశవరాజు, అమర్ నాథ్, రమేష్, సతీష్, కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ తల్లి'ని అవమానించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ -నర్సంపేట







సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవమానించిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లా మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణగౌడ్ అధ్యక్షతన చేపట్టిన నిరసనలో మనోహర్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాసి తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ఊపిరి తీస్తారా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవహేళన చేయడం సరైంది కాదన్నారు. కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, దేవోజు తిరుమల సదానందం, గాందె రజిత చంద్రమౌళి, రామసాయం శ్రీదేవి సుధాకర్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, చింతం విజయరాణి, ఉపాధ్యక్షులు యాదగిరి, మార్కెట్ మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు వార్డు అధ్యక్షులు సతీష్, పట్టణ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

పర్వతగిరి : సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని వ్యతిరేకస్తూ, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతిసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలనే నేపథ్యంలో పర్వతగిరి మండల కేంద్రం లోని తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. పర్వతగిరి మండల బీఆర్ఎస్ కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, వివిధ గ్రామల మాజీ సర్పంచ్ లు తౌటి దేవేందర్, పంజా మహేష్, ఏర్పుల శ్రీనివాస్, బండి సంతోష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్టపల్లి చిన్న మాధవరావు, మండల రైతు విభాగం అధ్యక్షుడు వెంకట్రాజ్యం, మండల యూత్ అధ్యక్షుడు బూర శ్యామ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, ఎస్టీ సెల్ మండల నాయకులు జాటోత్ భద్రు నాయక్, రంగు కుమార్ (పర్టిలైజర్), జిల్లా శ్రీనివాస్ మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని బోలోనిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహాల క్షీరాభిషేకం నిర్వహించడం జరిగిందని మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి తెలిపారు. రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై మేధావులు, కవులు, రచయితలు, కళా కారులు, వ్యతిరేకతపై స్పందించాలని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్, క్లస్టర్ బాధ్యులు కొత్తపల్లి కోటిలింగా చారి, గందె శ్రీనివాస్ గుప్తా ఇంగ్లీష్ శివాజీ మామిండ్ల మోహన్ రెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ మొగిలి, మండల ఉపాధ్యక్షుడు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ -నెక్కొండ



నర్సంపేటకు జిల్లా ఆస్పత్రి అందుబాటులోకి వచ్చే సం దర్భంగా నెక్కొండకు సివిల్ ఆస్పత్రి తరలించి వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో కేటాయించాలని బీఆర్ఎస్ మండల నేతలు డిమాండ్ చేశారు. నెక్కొండలో మంగళవారం మండల అధ్యక్షులు సంగని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపీపీ జ్యాటోత్ రమేష్, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంను హెల్త్ హబ్‌గా మార్చేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వంతో కొట్లాడి మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి, నర్సింగ్ కళాశాలల మంజూరు, నిర్మాణం చేయించి అనుమతులు తెప్పించారన్నారు. నర్సంపేటకు మెడికల్ కళాశాల, జిల్లా హాస్పిటల్ ను ప్రారంభమవుతున్న సందర్భంగా నర్సంపేటలోని సివిల్ ఆస్పత్రిని నెక్కొండ మండలానికి కేటాయించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో ప్రతిపాదనలో సిద్ధం చేయించడం జరిగిందన్నారు. ఆ ప్రకారం నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని నెక్కొండలో అందుబాటులోకి వచ్చేలా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ చూపాలన్నారు. నర్సంపేట నుంచి సివిల్ ఆస్పత్రి మరో కేంద్రానికి తరలించేలా కుట్రలు జరుగుతున్నాయన్నారు. నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే వరంగల్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పుతుందన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, గాదె భద్రయ్య, తోట సాంబయ్య, ఈదునూరి వెంకన్న, బక్కి కుమారస్వామి, బాధవత్ రవి, ప్రభాకర్, జుట్టుకొండ వేణు, సురేష్, యాకయ్య ప్రభాకర్, యూత్ అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శలు



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాదారపు బిక్షపతి, పులుకుర్తి గ్రామానికి చెందిన మాదారపు ఉప్పలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి వారి పార్థీవ దేహాలను సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారిమృతికి గల కారణా లను తెలుసుకొని వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన టిజిఓ



నవతెలంగాణ-సుబేదారి

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని టిజిఓ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా విచ్చేసిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రావు మంత్రికి కొత్త రాష్ట్రంగా ఏర్పడుటకు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల పాత్రను వివరిస్తూ తెలంగాణ అభివద్ధి లో అధికారుల, ఉద్యోగస్తులందరి పూర్తి సహాయ సహకారాలు అందించడం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోల రాజేష్ కుమార్, అన్వర్ హుస్సేన్, రవి ప్రసాద్ తదితరులు హాజరు అయ్యారు.

మొక్కలతోనే మానవాళికి మనుగడ : ఎంపీడీవో



నవతెలంగాణ-శాయంపేట

మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందని ఎంపీడీవో ఫణీ చంద్ర అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఐదు మొక్కలు నాటడమేకాక వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కీర్తిఅనిత, టెక్నికల్ అసిస్టెంట్ గౌతమ్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, ఎఫ్ఏ సదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోబోమని.. తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీ కుమార్ అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టేందుకు కేటాయించిన ప్రాంతంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టినందుకు నిరసనగా మంగళవారం సీతంపేట గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేసి,పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో భాషబోయిన రవీందర్, మేక భగవాన్ రెడ్డి, శరత్ కుమార్, సమ్మయ్య, బండారి అశోక్, బొక్క రవి, హేమంత్, రాజేష్ చారి, రాజు, సాగర్, రాజేంద్రం, సురేష్, అర్జున్, నారాయణ, రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు వరుణ్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.వరుణ్ 10వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం బి.కుమార్ తెలిపారు. ఈనెల 19 నుండి హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. వరుణ్‌ను మంగళవారం హెచ్ఎం కుమార్, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సిహెచ్.హైమ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఓజోన్ డే పోటీల్లో ఆర్బిట్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఓజోన్ డే సందర్భంగా నిర్వహించిన పోటీలలో హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులోని ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ 9వ తరగతికి చెందిన విద్యార్థి శ్రేయాన్ రెడ్డికి ప్రోత్సాహక బహుమతి లభించింది. సెప్టెంబర్ 16 సోమవారం ఓజోన్ డే సందర్భంగా వరంగల్ హంటర్ రోడ్డులోని ప్రాంతీయ సైన్స్ కేంద్రంలో నిర్వహించిన ఓజోన్ పొర పరిరక్షణ ప్రాముఖ్యంపై ఉపన్యాస పోటీల్లో గెలుపొందాడని పాఠశాల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్‌రెడ్డి, డైరెక్టర్ హరికరెడ్డి, ఉపాధ్యాయులు తెలిపి విద్యార్థిని అభినందించారు.

ఐలమ్మ విగ్రహానికి నివాళి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎంసిపిఐ(యు) నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరగాని రంజిత్, అంబాల సమ్మయ్య, నాలికే రాజమౌళి, సునీల్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవ యాత్ర



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మకు శవ యాత్ర చేసి దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పాడి కౌశిక్‌రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటి వ్యక్తిగా నిలవడానికి నోరు పారేసుకుంటున్నారని అన్నారు. ఆత్మహత్య చేసుకుంటానని హుజురాబాద్ ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకొని గెలిచాడాని అన్నారు. ఇకనైనా కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే భరతం పట్టడం ఖాయమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊసకోయిల ప్రకాష్ గజ్జల రమేష్ జక్కుల అనిల్ చిదురాల స్వరూప పొన్నాల మురళి వీరస్వామి రవీందర్ సేద్రేక్ సంపత్ పూర్ణ సుమన్ యాదగిరి కొమురయ్య రామచంద్రం పాల్గొన్నారు.

వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి

- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం, పోచమ్మకుంట మోడల్ గ్రేవీయార్డ్, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, రీజినల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణ, నాలాల ఆక్రమణలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్‌కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, వాటి పురోగతి, నిధుల కేటాయింపు, డంపింగ్ యార్డ్, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు, ఓఆర్ఆర్ పనులు, కాజీపేట ఆర్ఓబి, తదితర అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్‌రెడ్డి, మున్సిపల్, సాగునీటి పారుదల, ఆర్అండ్‌బి, తదితరశాఖల అధికారులతో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, అందుకే తనకు ఈ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించారన్నారు. వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎడ్యుకేషన్, హెల్త్‌అనేవి రెండు కళ్ల లాంటివని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంతో పాటు వరంగల్ నగరాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించినట్లు పేర్కొన్నారు.

నగర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటికి నిధులను కేటాయిస్తామన్నారు. పేదలకు పెద్దదిక్కుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ఉన్న జిల్లాలు, ఛత్తీస్‌గడ్ రాష్ట్రం నుంచి వైద్యసేవల కోసం నిరుపేదలు వస్తుంటారని, అలాంటి ఆసుపత్రిలో మందుల కొరత అనేది సహించలేనిదన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో మందుల కొరతరాకుండా చూసుకోవడంలో అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్యవైద్యంపై ఎమ్మెల్యేలు తరచుగా పర్యటించాలన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. అధికారులు సమన్వయంతో కృషిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో ఫిర్యాదులను స్వీకరించి వాటికి సంబంధించిన నివేదికను అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు వరద ముప్పు నుండి ప్రజలను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులుఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపాడినందుకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పాత్రికేయులకు ఇంటిస్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కాలయాపన చేసిందని పేర్కొన్నారు. అలాకాకుండా అర్హులైన వారి జాబితాను ఆయా కమిటీలు అందిస్తే ఇంటి స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటిస్థలాల విషయంలోఆయా యూనియన్లు రాష్ట్ర ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో ఒకసారి సమావేశమై చర్చించాలన్నారు. ఇటీవలనే హైదరాబాదులో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు.

నాలాలపై ఎలాంటి నిర్మాణాలు ఉన్న ఉపేక్షించవద్దని, ఎంతటి వారు ఉన్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాలాలపై నిరుపేదలు ఉన్నట్లయితే వారికి సరైనచోట నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే తీసుకుంటుందని, ఎంత పెద్దవాళ్ళు తీసుకున్న ప్రభుత్వం ఊరుకోదన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు ఏవైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవం కోసం వచ్చే అక్టోబర్ 2న ముఖ్యమంత్రి పర్యటన ఉండనుందని పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం సంబంధించిన వివిధ అంశాలపై ఆర్అండ్‌బి మంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్‌పై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధా రాణి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకోసం మరిన్ని నిధులను కేటాయించాలన్నారు. స్మార్ట్ సిటీ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. వరంగల్‌లో అనేక పురాతనఆలయాలు నెలవై ఉన్నాయని, వాటి పునరుద్ధరణ పనులను పూర్తి చేసినట్లయితే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా వరంగల్ నిలుస్తుందన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్కు స్థలాలు చాలా చోట్ల కబ్జాకు గురయ్యాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విలువైన పార్కు స్థలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివద్ధికి సమష్టిగా కషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ ఎంజీఎం అభివద్ధికి, వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు.

ఆయా జిల్లాలకు సంబంధించిన, గ్రేటర్ వరంగల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్, కుడా అధికారులు పాల్గొన్నారు.

తొలుత సొసైటీల సమస్యలకు పరిష్కారం..

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ నగరంలో గతంలో రెండు జర్నలిస్టు సొసైటీలకు వైఎస్ హయాంలో ఇచ్చిన జీవోల మేరకు నివేశన స్థలాల విషయంలో త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హన్మకొండ కలెక్టరేట్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రస్తావించిన ఈ అంశంపై మంత్రి స్పందించారు. నగరంలో ఏర్పడ్డ సిక్స్‌మెన్ కమిటీ వెంటనే మీడియా కమిషన్ చైర్మెన్‌తో భేటీ అయి విధివిధానాల విషయంలో ఒక నిర్ణయానికి రావాలని కోరారు. అనంతరం మిగతా జర్నలిస్టుల విషయంలో సర్వీసు, వాస్తవంగా జర్నలిజంరంగంలో వున్న సీనియర్లకు ప్రాధాన్యతనిచ్చేలా వ్యవహరించాలని, తదనుగుణంగా జాబితా వుండేలా వ్యవహరించాలని సూచించారు. తాజాగా హైద్రాబాద్‌లో జవహర్‌లాల్ జర్నలిస్టు సొసైటీకి కేటాయించిన భూమినివారికి స్వాధీనపరిచామన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నిలుపుకుంటామని మరోమారు హామినిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకేంద్రంలో వుండే జర్నలిస్టుల విషయంలో ఒకే విధాన నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలోనే సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కోకన్వీనర్ నాగరాజు పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కో-కన్వీనర్ బొక్కా దయాసాగర్, గడ్డంరాజిరెడ్డి, మస్కపురి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాయినికి 'ఫెడరేషన్' కృతజ్ఞతలు

వరంగల్ నగరంలోని రెండు సొసైటీల జర్నలిస్టుల నివేశనస్థలాల అప్పగింత విషయంలో పరిష్కరిస్తామని ఇచ్చిన హామికిగాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే నాయినిరాజేందర్‌రెడ్డిలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివి రాజు, పొలిమేర గోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

ఢిల్లీకి గులాంగిరి కోసమే రాజీవ్ విగ్రహం

- కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటం తెలంగాణ తల్లిని అవమానించడమేనని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుకు నిరసనగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, నార్లగిరిరమేష్, నాయిముద్దీన్, జానకిరాములు, రవీందర్ రావు, విక్రమ్, ఖలీల్, రాజు, అఫ్జల్, పరుశురాములు, రామ్మూర్తి, రఘు, మహేష్, విజయ్, రాము, మహమూద్, ఫాతిమా చారి, శంకర్, అనిల్, దేవమ్మ, సర్దార్, సుధాకర్, రాకేష్ యాదవ్, సుమన్, వీరు, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ విరాళం



నవతెలంగాణ-ఆత్మకూర్

భారతదేశంలోనే అరుదైన పంచ లింగాల శివాలయం ఆత్మకూరు మండల కేంద్రంలో పునర్నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ వివేకానంద రెడ్డి రూ.5 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. మంగళవారం ఆత్మకూరు పంచ లింగాల శివాలయం కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, కమిటీ బందం సభ్యులు సిరిపురం సంపత్, రేవూరి దేవేందర్‌రెడ్డి, ఉప్పుల సుదర్శన్, కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డిని కలిశారు.

నవంబర్ 6, 7, 8 తేదీలలో పంచ లింగాల శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మూడురోజులు మహా అన్నదానం, ప్రసాద వితరణ కావలసిన రూ.5 లక్షల చెక్కును ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వివేకానంద రెడ్డి , శివాలయ కమిటీ బృందానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి సమక్షంలో వివేకానంద రెడ్డి అందజేశారు.

పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతిపత్రం



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రంలో పెండింగ్‌లోఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపురూ.8వేలకోట్ల వరకుస్కాలర్షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్ఎంహెచ్ కాలేజ్ హాస్టల్స్ కి, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దెభవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వారికి వెంటనే పక్క భవనాలు నిర్మించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని, వెంటనే విద్యశాఖ మంత్రిని నియమించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు రోడ్ల మీదికి వచ్చి ఉద్యమాలు చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ డిసిసిబి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జాతీయపతాకాన్ని తెలంగాణరాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మారినేని రవీందర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వజీర్ సుల్తాన్, నర్సింగ రావు, రమేష్, దొంగల రమేష్, ఏలగం రవి రాజు,ఎర్రబెల్లి గోపాల్‌రావు, జీఎం ఉషా, బ్యాంక్అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి డి.రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ వేడుకలలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెంట్, ఏపీఓ రాజిరెడ్డి, అంగన్వాడి టీచర్ శ్రీవిద్య, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ఊరుగొండ, సీతారాంపురం, పసరుగొండ, సింగరాజుపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి బాలరాజు జాతీయజెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. ఒగ్లాపూర్ లో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎండి.ఖురేషి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, హెచ్ఎం సురేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు. పులుకుర్తి జీపీ ఆవరణలో కారో బార్ గోవిందు ఆనంద్ అధ్యక్షతన ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి హర్షం శీను జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుఅశోక్, పేరుకుసత్యం, గన్ను సరస్వతీ వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ డైరెక్టర్ ఈదునూరి సంతోష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి





హనుమకొండ చౌరస్తా : సెప్టెంబర్ 17న తెలంగాణలో విలీన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అధికారికంగా స్వాతంత్ర్య దినోత్సవంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ వీలీన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేదునూరి జ్యోతి, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, అశోక్ స్టాలిన్, తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్, మునగాల బిక్షపతి, కొట్టపాక రవి, కామర వెంకటరమణ, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

టీజీఎన్పీడీసీఎల్ కార్యాలయంలో...

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ కార్పోరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్ హన్మకొండ నందు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించాము. నక్కలగుట్ట లోని కార్పొరేట్ కార్యాలయంలో విజిలెన్స్ విభాగం నేతత్వంలో ఇంచార్జి డైరెక్టర్ హెచ్ఆర్డీ.అశోక్ కుమార్ వందనం సమర్పించారు. తదనంతరం జాతీయ జెండాను ఇంచార్జి డైరెక్టర్ హెచ్ఆర్డీ.అశోక్ కుమార్, ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల అమరుల స్థూపం వద్ద పూల దండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్ (ప్రాజెక్ట్) సదర్‌లాల్, ఇంచార్జి డైరెక్టర్ ఫైనాన్స్ వి .తిరుపతిరెడ్డి, ఇంచార్జి డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్, ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్దన్, సిజియంలు రవీంద్రనాథ్, కిషన్, అశోక్, బికంసింగ్, కెఎస్.గుట్ట, జీయంలు దేవేందర్, వెంకటకష్ణ, నాగప్రసాద్, శ్రీకృష్ణ, సత్యనారాయణ, కంపెనీ కార్యదర్శి కె.వెంకటేశం, వరంగల్ ఏపిటిఎస్ సిఐ గణేష్, ఎస్ఐ సుధాకర్, అకౌంట్స్, ఇంజనీర్స్, ఉద్యోగులు, ఆర్టిజన్స్, ఏపిటిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్రోహ దినంగా పాటిద్దాం

భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం, దున్నే వాడిదే భూమి అనే నినాదంతో ఆనాడు తెలంగాణ ప్రజలు ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, ఆయన సైన్యం అయిన రజాకార్లకు వ్యతిరేకంగా నడిపిన సాయుధ రైతాంగా పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, గణేష్, హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, శరత్, శివ, నరేందర్, మహేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చరణ్, అశోక్, సుచేందర్, రాక్షత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ భవన్‌లో...

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనాగాల వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, విజయ రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు. సుంచు చంద్రయ్య, రావుల సదానందం, బంక సంపత్ యాదవ్‌లు పాల్గొన్నారు.

శాయంపేటలో....

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫణీచంద్ర, పోలీస్ స్టేషన్లో సిఐ పి.రంజిత్‌రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయికృష్ణ, పశు వైద్యశాలలో డాక్టర్ సునీల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

నిజాం పాలన నుంచి విముక్తి పొందిన గొప్ప దినం ....

భారత దేశానికి స్వాతంత్రం వచ్చినా స్వేచ్ఛ కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్న వేళ జాతి పోరాటం ఫలించిన క్షణమని, నిజాం పాలన నుండి విముక్తి పొందిన గొప్పదినమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవంను పురస్కరించుకొని బుచ్చిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారపెల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, మారపల్లి కట్టయ్య, నిమ్మల రమేష్, జిన్నా ప్రతాప్ సేనారెడ్డి, ప్రపంచరెడ్డి, రాజేందర్, వరదరాజు, రఫీ, వీరన్న, బిక్షపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరులోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ వేలేరు తోపాటు వివిధ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం జి.రాజన్న, ఎంపీపీ ఎస్ వేలేరులో హెచ్ఎం లీలాబాయ్ జాతీయ జెండా ఎగరవేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ



నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను భూపాలపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భూక్యా వెంకన్న మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల నిర్వహణ, సంబంధిత రికార్డులు పరిశీలించారు. తరగతుల నిర్వహణ, ఎంసెట్ క్లాసుల నిర్వహణ, కళాశాలకు హాజరు కాని విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్ర పలకల ప్రసాద్, అధ్యాపకులు సమ్మయ్య, సదాశివ్, సదానందం, సంధ్య శ్వేత, రమాదేవి, నాగలక్ష్మి, శైలజ, పోచయ్య, పిన్నయ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.

అవగాహనతోనే వ్యాధుల నివారణ సాధ్యం

- ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

అవగాహనతోనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ, వ్యాధుల సంక్రమణ, వ్యాప్తి నివారణ మార్గాలు, నిరోధానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, వివక్ష నిర్మూలన చట్టం వివరణ, ఏ ఆర్‌టి మందులు తదితర అంశాలపై మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమీకృత సలహా పరీక్ష కేంద్రం కౌన్సిలర్ గాదె రమేష్ అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎయిడ్స్ పై నిర్వహించిన ఉపన్యాస పోటీలో ఉత్తమ విజేత కావ్యకు బహుమతిని అందజేశారు. అంతకుముందు మేడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడిపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కాటారం పీహెచ్‌సీ సిబ్బంది వివరించి డ్రై డే నిర్వహించారు. ఫీవర్ సర్వే చేపట్టి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్‌ఓ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎం కుమ్మరి రజిత, ఆశ కార్యకర్త కొండ గొర్ల లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాకేష్, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సృజన, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల రహిత దేశం కోసం పాటుపడాలి

జిల్లా కోఆర్డినేటర్ శాస్త్రాల తిరుపతి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బాల్యవివాహాల రహిత భారతదేశం కోసం పాటుపడాలని కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సహాయ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలన బాలికలపై లైంగిక దాడుల నిర్మూల, బాలికల సంరక్షణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల రహిత భారతదేశం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గణపురం సోషల్ మొబలైజర్ ఇనుగాల అశోక్, చెంచు మమత, రేగొండ మండల సోషల్ మోబిలైజర్ బలుగురి వెన్నెల, తదితరులు పాలొన్నారు.

మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి



నవతెలంగాణ-గణపురం

మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్‌కు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ సౌకర్యం కల్పించాలని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు పేరెంట్స్ కమిటీ సభ్యుడు గుర్రం తిరుపతిగౌడ్, జిల్లా టీచర్స్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి వినతిపత్రం అందించారు. మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల పాఠశాల గాంధీనగర్(లింగాల ఎక్స్ రోడ్)కు మార్చారని ఆ హాస్టల్‌కు మంచి నీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే స్పందించి మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో 'పోషణ్ అభియన్'



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమం చేపట్టారు. బాలింతలు, పిల్లల పోషణ, గర్భిణులు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లు మాట్లాడారు. ప్రతి గర్భిణీ అంగన్వాడి కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు తింటే రక్తహీనతను నివారించవచ్చని అన్నారు. ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, సరోజన, రమ, రజిత, భారతి, రజిత పాల్గొన్నారు.

కూరగాయాల విత్తనాలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం



మండలం లోని గాంధీనగర్ గ్రామంలో జలజీవిక స్వచ్ఛంద సంస్థ యస్‌వి.పి ఇండియా సహకారంతో 24 రకాల కూరగాయల విత్తనాలను మంగళవారం పంపిణీ చేసినట్లు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు భూర కరుణ తెలిపారు. జిల్లా మత్స్య శాఖ అధికారి అవినాష్ సహకారంతో కూర గాయల విత్తనాలు పంపిణీ చేశామని అన్నారు. కూరగాయల పంటలతో అధిక లాభం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామ మ త్స్య సంఘం అధ్యక్షుడు బి బాలాకృష్ణ, కార్యదర్శి సభ్యులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ మండల విద్యార్థుల హవా

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్(బాలికల) పాఠశాల విద్యార్థులు పాల్గొనగా ఎంపికయ్యారు. అండర్-16 బాలికల షార్ట్ పుట్ విభాగంలో పెద్ది అంజలి ప్రథమస్థాయి, అండర్-16 బాలుర 6 మీటర్స్ పరుగు పందెంలో జి కార్తికేయ రెండవ స్థానం, అండర్-14 బాలుర 600 మీటర్స్ పరుగు పందెంలో దుర్గం కరుణాకర్ తృతీయ స్థానంలో గెలుపొంది జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సరిత, పూర్ణిమ, పిఈడి, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు మంగళవారం సదరు విద్యార్థులను అభినందించారు.

అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ పోదెం వీరయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి





అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర అటవీ, అభివృద్ధి సంస్థ చైర్మెన్ పొదెం వీరయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన పేరిట అభయహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీ వార్డులకు అధికారులను పంపి గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో 137454 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 5930322 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించగా రూ.310567172 మహిళలకు ఆదా జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 5187 మందికి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందించామని, రూ.105059744 ఖర్చు చేసినట్లు తెలిపారు. వర్షా కాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. రుణ మాఫీ చేపట్టి జిల్లాలో 22357 మంది రైతులకు రూ. 277కోట్ల31వేలు రుణమాఫీ చేసినట్టు చెప్పారు. అలాగే జిల్లాలో 72766 మంది రైతులకు రైతుబీమా చేసినట్లు తెలిపారు. అకాల మరణం చెందిన 402 మంది రైతు కుటుంబాలకు రూ.20కోట్ల10లక్షలు ఆర్థికసాయాన్ని అందచేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పిడి చట్టం క్రింద కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అన్ని రకాల పంటల విత్తనాలు, అదేవిధంగా ఎరువులు కొరత లేకుండా సరిపడా సమృద్ధి నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గృహాజ్యోతి పథకం ద్వారా 51628 మంది లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ.75 62138 సబ్సిడీ చెల్లించామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే వంట గ్యాస్ ఇస్తున్నామని, 66019 మంది లబ్దిదారులను గుర్తించి ఇప్పటి వరకు 126808 సిలెండర్లు సరఫరా చేసి రూ.3.51కోట్లు సబ్సిడి చెల్లించామని అన్నారు. ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆగష్టు, సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వర్షాలకు కాళేశ్వరం అలాగే చెరువులు పూర్తిస్థాయిలో నిండుకుని మత్తడి పోసాయని, ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలతో వరదగండం నుండి ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ప్రజలను రక్షించుకున్నామని జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరించి పరిశుభ్రతలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణలు



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, జెడ్పీ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో...

ఎంతోమంది త్యాగాలతోనే హైదారాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్‌లో విలీనమైందని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిందని జిల్లాఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. నేటితో 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కోవడం జరుగుతున్నదన్నారు. అదనపు ఎస్పీ(ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఎ సంపత్ రావు, డీపీఓ ఏవో వసీం ఫర్హాన, సీఐలు, ఎస్సైలు, పోలిస్‌లు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

భూపాలపల్లి టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కౌన్సిలర్‌లు సిరుప అనిల్, ముంజల రవీందర్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, జోగుల సమ్మయ్య, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్. తాసిల్దార్ సత్యనారాయణ స్వామి. గ్రామపంచాయతీలో కార్యదర్శి విజేందర్, గ్రంథాలయశాఖ గ్రంథాలయ పాలకుడు ఆదిముల్ల మురళి, గాంధీనగర్ బుద్దారం మైలారం బుర్రకాయలగూడెం, చెల్పూర్, ధర్మరావుపేట పంచాయతీ కార్యదర్శులు రాకేష్, ముక్కెర హేమంత్, నవీన్, రాజు, హరిచంద్ర రెడ్డి, షఫీ జెండావిష్కరణ చేశారు.



మహదేవపూర్ : ప్రజాపాలన దినోత్సవం సం దర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల స్పెషల్ అధి కారి డీఎల్‌పీఓ ఎం వీరభద్రయ్య జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. గ్రామ కార్యదర్శి, సిబ్బంది పా ల్గొన్నారు. అనంతరం స్వచ్ఛ పారిశుధ్యం పై అవగా హన కల్పించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెం కటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు. మండ లస్థాయి అధికారులు పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో సంబం ధిత గ్రామ కార్యదర్శులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ జాతీయ జెండా ఆవిష్కరించారు ఆ యా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల తోపాటు వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం వేడు కలు మంగళవారం అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహ సిల్దార్ రవికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎం పీడీవో శ్యాంసుందర్, జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ విజయదేవితోపాటు అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్లు జెండా ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఇటీవల వరదలు వచ్చిన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరిం చిన అధికారులకు ప్రశంసాపత్రాలు లభించాయి.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని నేటితరం కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవల సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ముగింపు సభ జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరై మాట్లాడారు.... సెప్టెంబరు 17 వారసులు కమ్యూనిస్టులేనని, ఆ పోరాట స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 1946 నుండి 1951 వరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటము ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా పార్టీలే నిర్వహించాయనీ. నిజాంకు వ్యతిరేకంగా, ఇస్నూరు రామచంద్రారెడ్డి, పటేలు పట్వారి జాగిర్దారు జమీందారు విధానానికి వ్యతిరేకంగా ఎర్రజెండా పార్టీల ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాటాన్ని కొనసాగించాయని అన్నారు. పోరాటంలో మొదటి అమరవీరుడు దొడ్డి కొమురయ్య, చిట్యాల అయిలమ్మ, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు స్వరాజ్యం వంటి అనేకమంది నాయకులు 4000 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు అమరులైనట్టు చెప్పారు. మూడువేల గ్రామాల్ని విముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండా పార్టీలదని అన్నారు. ఈ పోరాటంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ లేదని నేడు హిందూ ముస్లింల తగాదాగా వక్రీకరించడం సరికాదని అన్నారు. తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం విలీనం, విమోచనం సమైక్య దినం, ప్రజా పాలన పేరుతోనే జరుపుతున్నారని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతాన్ని భారత యూనియన్ లో విలీనం చేసిన రోజు అని అన్నారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని, ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని, గుడిసెవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఉనికిపుచ్చుకొని భవిష్యత్తులో సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుదారి రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, సినిమాల రవికుమార్, నూనేటి నరేష్, మునుకుంట్ల రాజేందర్, వంగాల లక్ష్మి రజిని, భారత్ అక్క, బక్కమ్మ ప్రభాకర్, రాజశేఖర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యకు సింగిల్ విండో డైరెక్టర్ల సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్యకు సింగిల్ విండో డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా తాడిచెర్ల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య మొదటిసారిగా వచ్చిన నేపథ్యంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ ప్రకాష్ రావు ,డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమే ష్, సొసైటీ రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సొసైటీ అభివద్ధికి పాలక వర్గం, సొసైటీ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా రాజయ్య పిలుపునిచ్చారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి



నవతెలంగాణ-గణపురం

రుణమాఫీ పేరుతో రైతులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని పద్ధతి మార్చుకోవాలని బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మొతె కర్ణాకర్‌రెడ్డి హితవు పలికారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహా ఏర్పాటు రాజకీయం కోసమేనని అన్నారు. ప్రజల దృష్టి పక్కదారి పట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు పెట్టి రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీల అమలు కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసా గిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీ నరసింహారావు, మాజీ చైర్మెన్ పొరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు బైరగాని కుమారస్వామి, డాక్టర్ జనయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోకొరెడ్డి, గండు శ్రీధర్, కడారి ఓదెలు, పల్లెబొయిన సదయ్య, ఎలబోయిన భద్రయ్య, గాదె శేఖర్, చడా సర్వేషాం, అల్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని మహదేవపూర్ రైతువేదికలో మంగళవారం మహదేవపూర్, పలిమెల ఫర్టిలైజర్ డీలర్లకు మహదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... రెండు మండలాలకు సంబంధిచిన డీలర్లు అందరూ స్టాక్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు. రైతులకు బిల్స్ తప్పకుండా ఇవ్వాలని, ఎరువులను ఎక్కువ ధరలకు రైతులకు అమ్మకూడదు ఇతర రాష్ట్రాలకు ఎటువంటి ఎరువులను కూడా సరఫరా చేయొద్దని అన్నారు. నిబంధనలు పాటించని షాపులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్, ఏఈఓ ధర్మేందర్, ఫర్టిలైజర్ డీలర్స్ ప్రెసిడెంట్ అశోక్, జగదీశ్వర్, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సందీప్ మహేష్, తిరుపతిరెడ్డి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో స్వచ్ఛ పక్వాడ 4.0 ప్రతిజ్ఞ



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయంలో మంగళవారం ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది అధికారులు స్వచ్ఛపక్వాడ 4.0 ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులు కాకుండా జ్యూట్ బ్యాగులను వాడాలని, మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కవీంద్ర, ఏజీఎం ఎస్ జ్యోతి, డీజీఎం (సివిల్) రవికుమార్, డీజీఎం(ఫైనాన్స్) సురేఖ, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎన్విరాన్మెంటల్ అధికారి పోషమల్లు, డీవైపీఎం క్రాంతి, సీనియర్ పీఓ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com



తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-పాలకుర్తి

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ముఖ్ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా నిజాంనవాబుల ఆగడాలను ఎదిరిస్తూ వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగసాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ విలీనం దినోత్సవంపై బీజేపీకి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. సాయిధ పోరాటం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించాయని, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పోరాటాన్ని హిందూ, ముస్లిం మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించే ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తుందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. ట్యాంక్ బండపై సాయుధ పోరాట యోధుల విగ్రహాలను పెడతామని, సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని హర్షిస్తున్నామన్నారు. గతంలో బీఆర్ఎస్ పనులలో గత పదేళ్లుగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించిందని ఆయన అన్నారు. సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చర్చి భావితరాలకు అందించేలా ఉండాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, ఎం జనార్ధన్, చెల్లోజు మల్లేష్, జువారి రమేష్, చింతకింద అరుణ, కావటి యాదగిరి, చామకూర యాకు, చొప్పరి సోమయ్య, మోట శ్రీశైలం, ఎండి.యూనస్, సముద్రాల రాజు, పెండ్యాల సమ్మయ్య, ఎండి యాకుబ్ పాషా, ఎండి.జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ అస్తిత్వాన్ని అగౌరవపర్చిన సీఎం

మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న కడియం
మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు స్థానంలో సీఎం రేవంత్ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి, తెలంగాణ అస్తిత్వాన్ని అగౌరవపర్చారని, స్థానిక ఎమ్మెల్యే కడియం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల కాలం గడుస్తున్నా, నియోజకవర్గానికి ఒక్క పైసా నిధులు తేలేదని అధికారులను, పార్టీ నాయకులను బెదిరిస్తూ, రక్తాన్ని చెమటగా చేసుకుని కడియం గెలుపుకై కష్టపడిన కార్యకర్తలను దూరం పెడుతూ, మేకపోతు గాంభీర్యాన్ని చూపుతున్నాడని మాజీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య విమర్శించారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతో తెలంగాణ తల్లికి కేటాయించిన స్థానంలో రాహుల్ గాంధీ విగ్రహాన్ని పెట్టి అవమానపరిచారని రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. తెలంగాణ వాదులను ఆత్మ గౌరవాన్ని దెబ్బ కొట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, గాంధీల గురించి గాడిదలకేమి తెలుసునన్న మాటలను ఖండిస్తున్నామన్నారు. రేవంత్ ను ఢిల్లీ గాంధీలు పట్టించుకోకపోవడంతోనే, సీఎం రేవంత్ వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునేందుకు ఆరాటపడుతున్నాడని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే తన పదవి ఎలా కాపాడుకోవాలోనని, లేదంటే రాజీనామా చేయాల్సి వస్తుందేమోనని భయపడుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మళ్ళీ తామే అధికారంలోకి వస్తామని, ఆరు నూరైనా తెలంగాణ విగ్రహాన్ని అదే స్థానంలో నెలకొల్పుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మారపాక రవి, సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మండల అధికారప్రతినిధి చల్లా చందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు సురేష్ కుమార్, రాజన్ బాబు, యేసుబాబు, దేవయ్య రాజు, శ్రీనివాస్, ప్రసాద్, మల్లేశం, గుర్రం శంకర్, శ్రీనివాస్, చిట్టి బాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ కో డీఈఈని కలిసిన రైస్ మిల్లర్ల నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ కార్యాలయ నిర్వహణ అధికారి, డీఈఈ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం గణేష్ ను మంగళవారం రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా నాయకులు ఎడవెల్లి మాధవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ ప్రాంత రైతులు, విద్యుత్తు వినియోగదారులు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో దొడ్డ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి ఏకపక్ష ధోరణి వీడాలి...

కాంగ్రెస్ నాయకులు గిద్దెల రమేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గిద్దెల రమేష్ మాటాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తల అభ్యున్నతి కషి చేయాలి కానీ, గ్రూపు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ, కార్యకర్తలను అయోమ యానికి గురి చేస్తున్నారని, అందువలన జనగామలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, సొంత పార్టీ నేతలే కొమ్మురిప్రతాప్ రెడ్డిని విమర్శిస్తు న్నారని, పనితీరుకు నిదర్శనమని, అన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సలహాల సూచనలు పాటించి, అందరినీ కలుపుకుపోయి, పార్టీ అభివద్ధికి కృషి చేయాలని అన్నారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమానికి శ్రీకారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన-అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. మంగళవారం కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ 5 సంవత్సరాల్లో రూ.10 లక్షల కోట్లతో రూ. కోటి పట్టణ గహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు, మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ ఈఈ దామోదర్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పీడీ హర్షవర్ధన్, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా తెలంగాణ పక్షోత్సవాల ముగింపు మహాసభ

పట్టణంలో మహా ర్యాలీ ప్రదర్శన...
కమ్యూనిస్టులే నిజమైన వారసులు...

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగసాయుధ పోరాటాల పక్షోత్సవాల ముగింపు సభ అట్టహాసంగా ముగిసింది. గత 15రోజులుగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తెలంగాణ రైతాంగసాయుధ పోరాట సంఘటనల గురించి వివిధ రూపాల్లో ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చింది. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ సమీపంలోని ధర్మ కొండల్ రెడ్డి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసభలో ముఖ్యఅతిథిగా సికార్ ఎంపీ, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు రైతుఉద్యమనేత అమ్రారాం,విశిష్ట అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్‌లు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు స్థానిక క్రిస్టియన్ గ్రౌండ్‌నుండి అంబేద్కర్ ఆర్టీసీ చౌరస్తా నెహ్రూ పార్కుల మీదుగా ముగింపు సభ స్థలం వరకు మహా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దారి పొడవునా సీపీఐ(ఎం) శ్రేణులు, కళాకారులు డప్పు సప్పులు, కోలాటం ఆటలు,నృత్యాలతో ప్రదర్శన ర్యాలీగా సాగారు. దీంతో రోడ్లన్నీ ఎరుపు మయమయ్యాయి. ఈ ప్రదర్శన ర్యాలీలో పార్టీ శ్రేణులతో పాటు ప్రజాసంఘాలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ముగింపు సభలో మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూతెలంగాణ రైతన్న సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ పోరాటాలతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. దేశంలో ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటాన్ని, పోరాట చరిత్ర ను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.



ప్రజలపై మనువాద సిద్ధాంతాన్ని బిజెపి బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. వీరతెలంగాణ సాయుధ పోరాటం హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటం కాదని, అణగారిణ, అనుచబడ్డ దోపిడి బానిస బ్రతుకులకు వ్యతిరేకంగా సాగిన పోరాటమన్నారు. ఈ పోరాటంలో అనేకమంది అసువులు బాసారన్నారు. సాయుధపోరాటంలో దొడ్డి కొమురయ్య, వీరవనిత ఐలమ్మ, కాసం కృష్ణమూర్తి, జాటోత్ ఠానునాయక్, కాసం కృష్ణమూర్తి, కేసిరెడ్డి నరసింహారెడ్డి, ముకుంద రెడ్డి, నల్ల నరసింహులు, దడబోయిన నరహరి రంగసాని గోపాల్ రెడ్డి తిరుమల్‌రెడ్డి తదితర అనేకమంది పేదప్రజల కోసం తమ ప్రాణాలు అర్పించాలన్నారు. తెలంగాణ ప్రాంతంలోని రజాకార్లకు పేద బడుగు బలహీన వర్గాల మధ్య జరిగిన తెలంగాణ రైతాంగసాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించేందుకు కుట్రలు చేస్తుందన్నారు.ఈ కుట్రను ప్రజలు తిప్పి కొడతారు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల స్ఫూర్తితో నేటికీ కమ్యూనిస్టుల అండాతో ప్రజల అనేక ఉద్యమాలు చేస్తున్నారన్నారు. నాడు నేడు ఎప్పటికీ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందన్నారు.



ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్, సిపిఎం రాష్ట్ర కేంద్రం నుండి హాజరైన నాయకులు ఎం శోభన్ నాయక్, పుప్పాల శ్రీకాంత్, యాటల సోమన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బోట్ల శేఖర్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, ప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, ఎం రమేష్, బోడ నరేందర్, పోతుకునూరి ఉపేందర్, బి వెంకటేష్, ఎండి షబానా, కోడెపాక యాకయ్య, చిట్యాల సోమన్న, ఎండి అజారుద్దీన్, పొదల నాగరాజు, మండల కార్యదర్శి జి మహేందర్, సాధం రమేష్, మాచర్ల సారయ్య, బొడ్డు కరుణాకర్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు తూటి దేవదానం, ధర్మభిక్షం, వెంకట మల్లయ్య, కల్యాణలింగం, పర్వతం నరసింహులు, ఏదునూరి మదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

సంక్షేమ కార్యక్రమాల అమలులో మన రాష్ట్రం దేశానికే ఆదర్శం
ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు. ఆ తరువాత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన తదనంతరం ముఖ్య అతిథి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్దిదారులుకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ జిల్లాకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. వీరవనిత చాకలి ఐలమ్మ, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, షేక్ బందగి తదితరులంతా ఈ మట్టిలో నుండి వచ్చిన వారేనని కొనియాడారు. అనంతరం మైత్రేయ కళా క్షేత్రం, జనగామ చిన్నారులు చేసిన సంప్రదాయ నత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, అలాగే ధర్మకంచ జెడ్పీహెచ్ఎస్, జనగామ జెడ్పీహెచ్ఎస్ (బాలికలు), పెంబర్తి ఎంజేపీటీ (బాలికలు) దేశభక్తి గేయాల నత్యాలు వీక్షకులను అలరించాయి. తరిగొప్పుల మండలంకి చెందిన జాటోతు వీరయ్య విద్యుత్ షాక్‌తో మరణించగా అతని కుటుంబానికి రూ. 2లక్షల చెక్ ను అందించడమే గాక ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4లక్షల చెక్‌ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిసాయి.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ అధికారి సరిత, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, హౌసింగ్ ఈ ఈ దామోదర్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సరస్వతి, జిల్లా చేనేత శాఖ అధికారి చౌడేశ్వరి, వెనుకబడిన తరగతుల అభివద్ధి, సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ఏసీపీ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో

జనగామ : ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం స్థానిక జనగామ



మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వచ్ఛతాహీ సేవ ప్రతిజ్ఞ చేసిన అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ నేటి నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 30 వార్డులలలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వార్డు అధికారులు, స్వయం సహాయక సంఘాలకు, శానిటరీ సిబ్బందికి అవగాహన కల్పించి, తేదీల వారీగా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాం ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

డిసిసి ఆఫీసులో జాతీయ జెండావిష్కరణ

జనగామ కలెక్టరేట్ : ప్రజా పాలన దినోత్సవం వేడుకలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరుఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసినప్పుడే అమరవీరులకు నివాళులర్పించినట్లని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రాంచంద్రం, నరసింహారెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ రంగాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తెలంగాణ ప్రజా పాలన వేడుకల సందర్భంగా మంగళవారం నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయశ్రీ, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి జన్ను భాస్కర్, ఏసిపి కార్యాలయంలో



ఏసీపీ భీమ్‌శర్మ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ జి.వేణు, శివుని పల్లిలో డీఎల్పీఓ కార్యాలయంలో డీఎల్పీఓ వెంకట్ రెడ్డి, ఉన్నతశ్రేణి ఆరోగ్య కేంద్రంలో డా. సంధ్య, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి ఘనంగా ప్రజాపాలన వేడుకలు జరుపుకున్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలో కార్యాలయాల వద్ద ఆయా అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు గుర్రపు బాలరాజు, తమ్మడపల్లి మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు, నారాయణపురం మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, దాచేపల్లి నర్సింగరావు, రాజయ్య పాల్గొన్నారు

ఆలింపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో డీలర్ ఐలమ్మ కనకయ్యో కలసి మహాలక్ష్మి పథకం కింద 500కి గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్, మాజీఅధ్యక్షులు మంతపూర్ రాములు, పాపయ్య ,నాగుల్ మీరా, కొమురయ్య, పారుపల్లి ,పరమేశ్వర్, యూత్ అధ్యక్షులు సంపత్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేసిన ఎంపిడిఓ జలంధర్‌రెడ్డి ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రఘురామక్రిష్ణ , సూపరింటెండెంట్ . సీతారామ నాయుడు స్థానిక కార్యదర్శి, గ్రా.పం.సిబ్బంది, మహిళా సమైక్య సంఘాలు ప్రజలు పాల్గొనడము జరిగినది. స్వచ్ఛతా హి సేవా 2024 పక్షోత్సవాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎంపిడిఓ జలంధర్ రెడ్డి , తహశిల్దార్ వినయలత, ఎంపిఓ రఘురామక్రిష్ణ , సూపరింటెండెంట్ . సీతారామ నాయుడు, మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది.

ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది, మహిళా సమైక్య సంఘాలు ప్రజలచేపరిసరాలు పరిశుభ్రంగా చూసుకునేలా, మొ క్కలను కాపాడుకునేలా ప్రతిజ్ఞ చేపించడము జరిగినది.

ప్రజాపాలన దినోత్సవం సాక్షిగా నేతల లొల్లి

భగ్గుమన్న గ్రూపు రాజకీయాలు
మూడు ముక్కలైన జనగామ కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇంతకాలం నివురు కప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు భగ్గుమంది. నేతలు బాహాబాహీకి సిద్ధమయ్యారు. నువ్వెంత అంటే నువ్వు ఎంత అంటూ సవాలు విసురుకున్నారు. ఇప్పటికే మూడు వర్గాలుగా విడిపోయిన జనగామ కాంగ్రెస్ నాయకులు ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో మాటల కత్తులు దూసుకున్నారు. ఖబర్దార్ అంటే ఖబర్దార్ అంటూ కదనానికి కాలుదువ్వారు. తెలంగాణ విమోచనం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇందుకు వేదికయ్యింది. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతకుముందే జనగామ పట్టణానికి చేరుకున్న బీర్ల ఐలయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుండి నేరుగా కార్యకర్తలు నాయకులు ముఖ్య అనుచరులతో విప్ వెంట బిసిసి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కూడా కలెక్టరేట్ కు చేరుకున్నారు. ముఖ్య అతిథితోపాటు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కూడా వేదికనెక్కారు. అక్కడే ఉన్న మరో వర్గం నేతలకు ప్రతాప్ రెడ్డి వేదిక పైకి ఎక్కడం నచ్చలేదు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి పాల్గొనడం ప్రోటోకాల్ కు విరుద్ధమంటూ అభ్యంతరం తెలిపారు. స్వంత పార్టీ నేతల నుండే ప్రతిఘటన ఎదురు కావడంతో కొమ్మూరి వర్గము నేతలు, నాయకులు, కార్యకర్తలు కూడా ఎదురుదాడికి దిగారు. ఇరు వర్గాల శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు లింగాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ తదితరులు ఒక వర్గంగా ఏర్పడి ప్రతాప్ రెడ్డి అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి తదితర నాయకులు ప్రతాప్ రెడ్డి కి మద్దతుగా నిలిచారు. జనగామ ఎసిపి పార్థసారథి నేతత్వంలో పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలకు నచ్చచెప్పి అక్కడి నుండి పంపించి వేశారు. తదితర పరిణామాల నేపథ్యంలో ప్రతాపరెడ్డి కొద్దిసేపటికి వేదిక దిగి వచ్చారు.కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ గా ఉంటుందని ఇలాంటి సంఘటనలు అన్నీ ఆ పార్టీలో మామూలేనని పలురు వ్యాఖ్యానించడం కనిపించింది. ఇదిలా ఉండగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ లో రూరల్ ప్రాంతానికి చెందిన నాయకులు కొంతమంది సీనియర్ కార్యకర్త నర్సింగరావు ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో ప్రతాప్ రెడ్డి నాయకత్వం పట్ల తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్లు వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, ఎర్రమళ్ళ సుధాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు తదితరులంతా కొమురి ప్రతాప్ రెడ్డి నాయకత్వం పట్ల చాలా కాలం నుండే అసమ్మతి రాగం ఆలపిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఎక్కడైనా నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు ఉండొచ్చేమో కానీ స్వపక్షంలోనే విపక్షం ఉండడం ఒక్క కాంగ్రెస్ పార్టీ లోనే సాధ్యం అనే వ్యాఖ్యలు ఆసక్తిని కలిగిస్తున్నాయి.

సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన నాయకులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చోటు చేసుకుం టున్న పలు పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మంగళవారం ఈ మేరకు నియోజక వర్గంలోని వివిధ మండలాల వచ్చిందిగా మండలాల పార్టీ అధ్యక్షులు తీర్మానం చేశారు. జనగామ నియోజక వర్గం నుండి మాజీ శాసనసభలు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలువడం కోసం ఎంతో కష్టపడినా కూడా ప్రజలు ఆదరించినా సినియర్లమని చెప్పుకుంటూ చేసిన ద్రోహం వల్ల ఓటమి చెందినట్లు పేర్కొన్నారు. వీరిపై పిసిసి లో చేసిన ఫిర్యాదు ద్వారా వీరికి పార్టీ క్రమశిక్షణ చర్యల కింద షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చిందని, అయినా మీరు ప్రవర్తన మార్చుకోకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూనే ఉన్నారన్నారు.కొంతమంది నల్గొండ జిల్లా నేతలు నియోజకవర్గంలో ప్రతీ అంశంలో జోక్యం చేసుకుంటూ వర్గాలను పెంచి పోషిస్తున్నారని, ఓడిపోయిన అభ్యర్థులను నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించినప్పటికీ కొంతమంది జిల్లా అధికారులు మాత్రం ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని ఇవ్వడం లేదన్నారు. జిల్లా అధికారులకు, రాష్ట్ర అధికారులకు మా ఇన్చార్జిల విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

అదేవిధంగా నా జనగామ నియోజకవర్గంలో ఇతర జిల్లాల నేతల జోక్యం లేకుండా ఆదేశించాలని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర నేతల జోక్యాన్ని కూడా ఆపాలని వారు కోరారు. డిసిసి ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్, డిసిసి పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నర్మెట మండలం అధ్యక్షులు లక్ష్మీనారాయ, తరిగొప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామచంద్రం, మహమ్మద్ షరీఫ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డికి కూడా కూడా ఫిర్యాదు చేశారు.

1790 కుటుంబాలకు రూ.2.18 కోట్లు నష్టపరిహారం

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు బాధితుల వివరాలను క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి, వాటి ఆధారంగా జిల్లాలోని 1790 కుటుంబాలకు రూ.2 కోట్ల, 18 లక్షల 65 వేల, నష్టపరిహారం కింద నేరుగా బాధిత కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో (డిబిటీ) ఆన్‌లైన్ విధానం ద్వారా జమ చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. . వరద ప్రభావిత గ్రామాలలో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, విద్యుత్ సరఫరా, త్రాగునీరు అందించడం, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, చేస్తూ బాధిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

కార్మిక హక్కుల సాధనకై పోరాడాలి

23న చలో హైదరాబాద్ ముట్టడి

బీసీడబ్ల్యూఎఫ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ



కార్మిక హక్కుల సాధనకై ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ఉద్యమించాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ (బీసీ డబ్ల్యూఎఫ్ -సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశం దూడపాక ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కొండ ఉప్పులయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమాన్ని ప్రభుత్వాలు కార్పొరేట్ బీమా రంగాలకు తాకట్టు పెట్టే విధంగా కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డుని కాపాడుకోవడానికి ప్రతి కార్మికుడు గ్రామ గ్రామాన కదిలి రావాలని, సెప్టెంబరు 23న కార్మిక కమిషనర్ కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు పుష్పక ముత్తయ్య, దూడపాక రాములు, గ్రామ అధ్యక్షులు దూడపాక ఉపేందర్, ఉపాధ్యక్షులు చిరంజీవి, కార్యదర్శి వై.వెంకట్‌రాములు కోశాధికారి డి.వెంకట్రాములు భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, తదితరులు ఉన్నారు.

అడవీ సంపదను రక్షించుకోవాలి

ఫ్లైయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో కృష్ణమాచారి

కుంటలు, చెక్ డ్యాంల పరిశీలన



నవతెలంగాణ-గూడూరు

గూడూరు అటవీ శాఖ పరిధిలోని మట్టేవాడ ఈస్ట్ బీట్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉండే కుంటలు, చెక్ డ్యాంలను మంగళవారం భద్రాద్రి సర్కిల్ ఫ్లయింగ్ స్క్వాడ్ పార్టీ డీఎఫ్ఓ కృష్ణమాచారి తనిఖీ చేశారు కుంటలు చెరువులను పరిశీలించి పని సూచనలు ఇచ్చారు. అటవీ పరిధిలో ఉండే చెక్ డ్యాంలను, కుంటలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అడవి సంపదను రక్షించుకోవాలని సిబ్బందికి సూచించారు ఈకార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్ఓ మధుసూదన్, డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు అటవీశాఖ రేంజ్ అధికారి బానోత్ సురేష్ నాయక్, మట్టేవాడ సెక్షన్ ఆఫీసర్ గజ్జి, స్వప్న, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చాణిక్య, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలానికి తనకు సంబంధం లేదు

నాపై తప్పుడు ఆరోపణలు సరికాదు: తిరుమలారెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు సంబంధించి నాపై తప్పుడు ఆరోపణలు సరికాదని చిట్యాల గ్రామానికి చెందిన రావుల తిరుమలారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 16 న 'స్మశాన వాటిక స్థలం యదేచ్ఛగా కబ్జా' అనే శీర్షిక నవతెలంగాణలో ప్రచురితమైంది. నేను సమాజంలో గౌరవం ఉన్న వ్యక్తిని, నేనంటే గిట్టని వారు నాపై పలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 596/ఏ లో 2.20 ఎకరాల పొలం నా పేరు మీదనే పట్టా కలదు. కాని గత కొన్ని సంవత్సరాలుగా ఆ స్థలం నా ఆధీనంలో లేదు. నాకు ఆ స్థలానికి ఎలాంటి సంబంధం లేదు. మరోసారి నాపై ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తానని తెలిపారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య

నవతెలంగాణ-తొర్రూరు



టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండి.రఫీ అధ్యక్షతన మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈకార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య మాట్లాడుతూ నూతనంగా విచ్చేసిన ప్రిన్సిపాల్ నాగేశ్వరరావుకు, స్టాఫ్ కు స్వాగతం పలుకుతూ స్టాఫ్‌ను ఉద్దేశించి మాట్లాడారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా కారుణ్య నియామకాలను వర్తింపజేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అలాగే హాస్టల్ నిర్వహించుటకు ప్రత్యేకంగా వార్డెన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ, మండల కార్యదర్శి పి.వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ


నవతెలంగాణ-నెల్లికుదురు

సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు తెలిపారు. మండల కేంద్ర ంలోని మహిళకు రక్షణ ప్రభుత్వం కల్పించాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పించడానికి రక్షణ చర్యలు తీసుకోవాలని, సీఐటీయూ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. అన్ని రంగాలలో సమాన వేతనాలు అమలు చేయాలని, మహిళలకు ఉమ్మడి చట్టాలు అమలు చేయాలని అన్ని కార్యాలయాలలో మహిళలకు భద్రత కల్పించాలని, వైద్యులు, నర్సులు పారామెడికల్ సిబ్బంది ఆశా వర్కర్లు వ సహా ఆరోగ్య సిబ్బందికి భద్రతను ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సురేష్, శ్రీను, భిక్షపతి, ఎల్లయ్య, విజయ, రేణుక ఉప్పలయ్య, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

అధికారికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల(బాలుర) విధుల పట్ల అలసత్వం వహిస్తున్న ప్రిన్సిపాల్ పై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మందా శశి కుమార్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బెల్లి అనిల్ కుమార్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు.

సావిత్రమ్మకు ఎమ్మెల్యే మురళీనాయక్ ఘన నివాళి..

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత వార్డు కౌన్సిలర్ సూర్ణపు సోమయ్య, సతీమణి సూర్ణపు సావిత్రమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ ముఖ్య మురళీనాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య ఉమలు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రమ్మ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు, బడుగు బలహీన వర్గాల కోసం తన మాట ఒక తూటగా తన ప్రజాసేవే, జీవితంగా సూర్ణపు సోమయ్య ఆశయాల భాగస్వామిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు వార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు



ప్రభుత్వ విప్, డాక్టర్ తేజావత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తుందని ప్రజాపాలనతోనే అన్ని వర్గాలు ప్రజలకు సంక్షేమాలు అందుతాయని ప్రభుత్వ విప్ డాక్టర్ తేజావత్ రామచంద్రనాయక్ అన్నారు. సెప్టెంబర్ 17 సైదా పోరాట దినోత్సవం సందర్భంగా మంగళవారం మానుకోట జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక అతిథిగా హాజరైన డాక్టర్ రామచంద్రనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అభయహస్తం హామీలను అమలు చేసిందన్నారు. అ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీ లను 48 గంటల్లోనే నెరవేర్చిందన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ద్వారా రాష్ట్రంలో 87.12 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 55.6 లక్షల మంది మహిళలు ఉచిత రవాణ సౌకర్యాలు వినియోగించుకున్నారన్నారు రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల పెంపు తోపాటు 163 చికిత్సలను చేర్చి మొత్తం 1835 చికిత్సలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తున్నట్టు తెలిపారు ఈ పథకం ద్వారా పదివేల 876 మంది పేదలకు రూ.22 కోట్ల 90 లక్షల 374 చికిత్స చేశారన్నారు. రూ.500 వంట గ్యాస్ పథకం ద్వారా 40 లక్షల మంది లబ్ధిదారులతో మొదలై 42.90 లక్షల మంది లబ్ధి పొందుతున్నారన్నారు ఇందులో రూ.3.71 కోట్ల సబ్సిడీ అందుతుందని తెలిపారు గృహ జ్యోతి పథకం ద్వారా 99.927 మంది జిల్లాలో జిల్లాలో కుటుంబాలకు 48,62682 మంది కుటుంబాలు రాష్ట్రంలో లబ్ధి పొందు తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా రాష్ట్రంలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రుణమాఫీ పథకం ద్వారా రాష్ట్రంలో 22 లక్షల ఇరవై రెండు వేల అరవై ఏడు మంది రైతులకు రూ.17869 కోట్ల 21 లక్షల అందించామని తెలిపారు త్వరలో రైతు భరోసా పెంచి రూ.15 వేలు రూపాయలు రైతులకు పంపిణీ చేస్తామన్నారు. వచ్చే వానాకాలం పండుగ ద్వారా వారికి రూ.500 బోనస్ ఇస్తామన్నారు విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, డిఎఫ్ఓ బి.విశాల్, జిల్లా అధికారులు, పురప్రముఖులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

సావిత్రక్కకు లాల్ సలామ్..

అన్ని వర్గాల ఆత్మీయ బంధువు

పేరుపేరునా పలకరించే ప్రతి రూపం

మహిళా లోకానికి మరపురాని జ్ఞాపకం

ఎర్రజెండాలో ఆమె ఒక చుక్క

నేడు సావిత్రమ్మ సంస్మరణ సభ

అశేష జన వాహిని మధ్య ఘన నివాళులు

నవతెలంగాణ-మహబూబాబాద్





అక్క చెల్లి అన్న తమ్మి అంటూ ఆత్మీయంగా పలకరించే ఆ స్వరం ఇక పలకదు.. కుల, మత ప్రాంత రాజకీయాలకతీతంగా పలకరించే ఆ రూపం ఇక కనిపించదు. మహిళా పోరాటాలలో ముందుండే అడుగులు ఇక ఉండవు.. పోరాటం ఏదైనా నేనున్నా అంటూ నినదించే ఆ గొంతుక ఇక వినిపించదు... మహిళా పోరాటాల్లో బిగించిన పిడికిలి ఇక పైకి ఎత్తదు.. భూ పోరాటాలలో ఆమె చేతిలో ఎర్రజెండా ఇక ఎగరదు. ప్రజా పోరాటాలలో ఎర్ర చీరతో ఎర్రజెండా రెపరెపలాడుతుండగా ఆమె అడుగులు ప్రత్యర్థులకు దడ... సంక్రాంతి ముగ్గులలో రంగ వల్లలలో ఆమె రూపం ఇక మెరవదు. బతుకమ్మ ఆటపాటల్లో ఆమె కనిపించదు. పోరాటాలలో ఎర్రజెండ చేత పట్టిందంటే ఆకలి దప్పులు ఉండవు. అక్క నాకు అన్యాయం జరిగిందంటే ప్రత్యర్థులు ఎంతటి వారైనా సరే పిడికిలి దించేది లేదు. ఎర్రజెండా వదిలేది లేదు... ఇది మహబూబాబాద్ పట్టణ సీపీఐ(ఎం) అనుబంధ ఐద్వా అధ్యక్షురాలు సూర్ణపు సావిత్రమ్మ పోరాట రూపం ఉద్యమ ప్రతిరూపం.. ఎర్రజెండా పోరాటాలకు ఆమెకు దిక్సూచి... మహిళా ఉద్యమ పోరాటాలకు ఆమె అండ దండ.. ఆమె అనారోగ్యంతో ఈనెల 8వ తేదీన తుది శ్వాస విడిచారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ పండుగ ఏదైనా సరే వారింట్లో సందడే సందడి. ఇది సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , 29వ వార్డు కౌన్సిలర్ సూర్ణపు సోమయ్య కుటుంబం తీరు.. నాలుగు దశాబ్దాల పాటు ఓటమెరుగని నేతగా.. ఎర్ర జెండా పట్టుకుని పేదలకు నేనున్నానంటూ ఉద్యమిస్తున్న ఆ దంపతులు కమ్యూనిస్టు కార్యకర్తలకు ఆదర్శం. వారే సూర్ణపు సోమయ్య- సావిత్రమ్మ దంపతులు. సూర్ణపు సోమయ్య సతీమణి సావిత్రమ్మ మృతి సీపీఐ(ఎం) కార్యకర్తలకు తీరని శోకాన్ని మిగిల్చింది. వారి బంధు వర్గాన్ని దుఃఖసాగరంలో ముంచింది. ఆ కుటుంబ బంధుమిత్రులను కలచివేసింది. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం జిల్లాలోని అన్ని ప్రజాసంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు అందరూ తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈనెల 9న మహబూబాబాద్ లో నిర్వహించిన సావిత్రమ్మ అంతిమయాత్ర సంతాప సభలో అశేష జన వాహిని పాల్గొంది. బాధాతత్వ హృదయాలతో చెమ్మగిల్లిన కళ్ళతో ఆమెకు వీడుకోలు పలికారు..

కమ్యూనిస్టు నిప్పు కనిక..

ఆమె ఒక్క నిప్పు కనిక కమ్యూనిస్టు పార్టీకి కరుడుగట్టిన కార్యకర్త సీపీఐ(ఎం) పార్టీకి ముఖ్య నాయకురాలు. పేదల పక్షపాతిగా అన్ని వర్గాల ప్రజలకు అండ దండగా నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పోరాటాల మమేకమైన అయిన సూర్ణపు సావిత్రమ్మ ఇక లేరు. అంటే నమ్మకం కలగడం లేదు . ఎ మహబూబాబాద్ జిల్లా కేంద్రమైనప్పటికీ పట్టణ ప్రజలందరికీ సురపరిచితురాలు. పోరాటాలలో అగ్రస్థానంలో నిలిచే సావిత్రమ్మ గొంతు ఇక వినిపించదు అంటేనే సీపీఐ(ఎం) శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. పేదలకు భూ పంపిణీ గుడిసెల పోరాటంలో నేనున్నా అంటూ రాత్రి పగలు వెన్నంటే నిలిచిన సావిత్రమ్మ ఇంకా లేదనే విషయాన్ని పట్టణ ప్రజలు మరువలేక పోతున్నారు.మానుకోట పట్టణ రాజకీయాల్లో ఐదు దశాబ్దాలుగా అహర్నిశలు కృషి చేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య సతీమణి సువర్ణపు సావిత్రమ్మ గత నాలుగు దశాబ్దాలుగా సీపీఐ(ఎం) పార్టీ నిర్వహించే అన్ని పోరాటాలలో మహిళా సంఘం పోరాటాలలో ఆమె అగ్రస్థానంలో నిలిచారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ఆ పిలుపును తాచూ తప్పకుండా పాటిస్తూ పోరాటాలలో అగ్రస్థానంలో ముందు వరుసలో నిలిచేవారు. సావిత్రమ్మ భర్త సూర్ణపు సోమయ్య మహబూబాబాద్ మేజర్ గ్రామపంచాయతీకి రెండుసార్లు వార్డు కౌన్సిలర్ గా, ఒకసారి ఉప సర్పంచ్‌గా మహబూబాబాద్ మండల పరిషత్ ఎంపీటీసీగా, జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా రెండుసార్లు వైస్ చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిలర్ గా సీపీఐ(ఎం) పార్టీ ఫ్లోర్ లీడర్‌గా మున్సిపాలిటీలో బాధ్యత నిర్వహిస్తున్నారు. సోమయ్య ఆరుసార్లు ప్రజాప్రతినిధులుగా గెలుపొందడంలో సావిత్రమ్మ కీలక పాత్ర పోషించారు. ఆమె మృతి పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్య దర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకట్, సుంకర వీరయ్య, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, జిల్లా సీపీఐ(ఎం)నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. జి. నాగయ్య, సాదుల శ్రీనివాస్‌లు మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూల మాలలతో నివాళులర్పించారు.



ఎర్రజెండాతో పండుగల్లో మమేకం..

హిందూ ముస్లిం క్రిస్టియన్ పండగ ఏదైనా సరే ఎర్రజెండాతో మమేకం చేసి ఆటపాటలతో అందరిని అలరించడం ఆమె నైజం. అన్ని వర్గాల ప్రజలు ఆటపాటలతో పండుగలను సందడి చేసుకునేలా ఆమె వ్యూహరచనలు ఉండేవి. సంక్రాంతి పండుగ సందర్భంగా రంగురంగుల రంగవల్లులు ముగ్గులతో మహిళలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసేవారు. దసరా పండుగలో బతుకమ్మ ఆటపాటలతో అందరిని అలరించేవారు. అలాగే క్రిస్టియన్. రంజాన్ పండుగలలో కూడా మమేకమై సందడి చేసేవారు. మహబూబాబాద్ పట్టణంలో పాత బజార్‌లో గుమ్మనూరు ప్రాంతానికి చెందిన ప్రజలకు వెన్నుదన్నుగా అండదండగా రాత్రి పగలు సేవలు అందించారు. ఆ ప్రాంత ప్రజలు తమకు ఏ కష్టం వచ్చినా సావిత్రమ్మ తలుపు తట్టేవారు. సహాయం కోరి వచ్చిన వారందరికీ నేనున్నానంటూ అభయ హస్తమించి ఆదుకునేవారు ఎంత కష్టం వచ్చినా సావిత్రి అక్కకు చెప్పుకుంటే తీరిపోతుందని ఆ ప్రాంత ప్రజలు భావించేవారు. ఇంటికి ఎవరు వచ్చినా అల్పాహారం ఇచ్చి కుశల ప్రశ్నలు అడిగి తెలుసుకునేవారు. మహిళలకు పేదలకు అన్యాయం చేసిన వారు ఎంతటి వారైనప్పటికీ వారిని నిలదీసి ప్రశ్నించడంలో సావిత్రమ్మ ముందు ఉండేవారు. పార్టీ జిల్లా రాష్ట్ర నాయకత్వం ఎవరు వచ్చినా సావిత్రమ్మను పేరు పెట్టి పిలిచి పలకరించేవారు. పార్టీ తీసుకునే పోరాటాలు నిర్ణయాలలో ఆమె సలహాలు సూచనలు తప్పకుండా ఉండేది.

నేడు మానుకోటలో సంస్మరణ సభ..

సీపీఐ(ఎం)అనుబంధ ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సూర్ణపు సావిత్రమ్మ సంస్మరణ సభ నేడు (బుధవారం) మానుకోటలో ఇల్లెందు రోడ్‌లో ఆర్తి గార్డెన్లో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, ప్రజలు పాల్గొననున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించే సంస్మరణ సభకు సీపీఐ(ఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య సీపీఐ(ఎం) నాయకత్వం, కార్యకర్తలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు.

తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే..



సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం తొర్రూర్ మండలంలో కంఠాయపాలెం, గుర్తూర్, అమ్మాపురం, గోపాలగిరి గ్రామాలలో అమరవీరుల స్తూపాలకు పుష్పాంజలి ఘటించి సీపీఐ(ఎం) పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ వారోత్సవాలను ముగింపు సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సీపీఐ(ఎం) తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్‌లు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈతరం పై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ తొర్రూర్ మండల నాయకులు, డోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగాని యాకయ్య, కొత్త వెంకట్‌రెడ్డి శంకరాచారి, ధరావత్ యాకన్న, సతీష్, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టులే వారసులు: సీపీఐ(ఎం)

బయ్యారం:

సెప్టెంబర్ 17ను కాంగ్రెస్, బిజెపి లు తమస్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారే తప్ప అసలైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు అన్నారు. మంగళవారం స్థానిక వేజెల్ల సైదులు రావు భవనంలో మెరుగు వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి ప్రజల్ని విముక్తి చేసింది తెలంగాణ సాయుధ పోరాటం అని, కాని సాయుధ పోరాటాలు లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని వారన్నారు. ఆ లక్ష్యాలను సాధించడం కోసం ప్రతి సీపీఐ(ఎం) కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. నాటి సాయుధ పోరాటాల స్ఫూర్తితో బూర్జువా పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండ గడుతూ ప్రజా పోరాటాలను నిర్మించాలని వారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలోకి ముందుకు వెళ్లాలంటే ఆనాటి సమైక్య పోరాటాలు, ఉద్యమాలు అవసరమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వల్లాల వెంకన్న, చంటి, యాకూబ్, నాగేశ్వరావు, మోహన్, భద్రయ్య, తిరుపతిరావు, పురుషోత్తం అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గడ్డ.. కమ్యూనిస్టుల అడ్డా..





సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

మహబూబాబాద్:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల వీరోచిత త్యాగాలతో నాటి తెలంగాణలో వెట్టి చాకిరి, బానిస బతుకుల విముక్తి కావింపబడ్డాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాల సందర్భంగా కురవి మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ భూస్వామ్య శక్తుల దోపిడీ దొరల ఆగడాలు, రజాకార్ల దాడుల, నిజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల నాయకత్వంలో మహోన్నతమైన ఉద్యమంలో 4000 మంది ప్రాణాలను బలిపెట్టి 10 లక్షల ఎకరాల భూమిని పంచి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘనమైన చరిత్రను మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా రెండు మతాల మధ్య పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆకుల రాజు, కురవి మండల కార్యదర్శి మలేటి కోటయ్య, సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య, మండల నాయకులు ఎస్.కె మల్సూర్, నల్లపు సుధాకర్, రిటైర్డ్ టీచర్ బాదే సైదులు, మల్లయ్య, గంధసిరి శ్రీనివాస్, మాలోత్ కిషన్, కొండబత్తుల వెంకన్న, మనోహర్, చిన్నబోయిన దర్గయ్య, కృష్ణ కట్ల కష్టయ్య గంధసిరి పద్మ, మురళి, జ్యోతిబసు, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

పేదలు అభివృద్ధి చెందాలంటే అది సాయిధ పోరాటాల లక్ష్యమని అది పోరాటాలతోనే సాధ్యమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వార్షికోత్సవ సభను ఘనంగా సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పేద ప్రజల అభివద్ధి కోసం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలను తీసుకువచ్చి అనేక పోరాటాలు చేస్తే పోరాటాల ఫలితమే నేడు న్యాయం జరిగిందన్నారు. విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, పేదలు విద్యార్థులు ఐక్యత అయి మన హక్కుల కోసం మనం పోరాడుకొని న్యాయం చేసుకునే విధంగా ముందుకు సాగాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఈసంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, రామ్‌కటి ఐలేష్, సురేష్ హెచ్.వెంకన్న బి.వెంకన్న విజయ, రేణుక వీరస్వామి, శేఖర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



కొత్తల(పెద్దల) పండుగకు స్థానిక సెలవు ఇవ్వాలి
మంత్రి, కలెక్టర్‌లకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- ములుగు

సెప్టెంబర్ మాసంలో ఉత్తరకార్తి మొదటి పాదంలో బుధవారం నాడు కొత్తల(పెద్దల) పండుగకు ఏజెన్సీ ప్రాంతం అయిన ములుగు జిల్లాకు స్థానిక సెలవు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌కు ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆలిండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ఈ బుధ, గురువారాలలో జరిగే ఈకొత్తల(పెద్దల) పండుగ ప్రతి ఆదివాసి జరుపుకుంటారని ములుగు జిల్లాలో స్థానిక సెలవుని ప్రకటించి ఆదివాసిలు కొత్తల (పెద్దల) పండుగ ను పెద్దఎత్తున జరుపుకునే లాగా సహకరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆలిండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ అల్లెం అప్పయ్య, జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవికాంత్, నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-మంగపేట:

ఆదివాసీలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పెద్దల పండుగ సందర్భంగా ఐటీడీఏ పరిధిలోని అన్ని ప్రభుత్వ సంస్థలకు నేడు(బుధవారం) సెలవు ప్రకటించాలని ఆదివాసి సేన డివిజన్ అధ్యక్షుడు పోలబోయిన ఆదినారాయణ కోరాడు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఐటీడీఏ ఏటూరు నాగారం పరిధిలో ఎక్కువగా ఆదివాసీలే నివసిస్తున్నారని, ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం జరుపుకునే పెద్దల పండుగకు సెప్టెంబర్ 18ని జిల్లా కలెక్టర్ సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు.

ప్రజాపాలనతోనే పేద ప్రజలకు మేలు
జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట:



వ్యక్తుల కనీస అవసరాలు తీర్చాలనే సంకల్పంతో కొనసాగే ప్రజా పాలనతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అకినేపల్లి, మల్లారం గ్రామంలోనీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క నాయకత్వంలో ములుగు జిల్లా అభివృద్ధి బాట పట్టిందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమమైనా స్వచ్ఛత హీ-సేవలో భాగంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, ధూళిపాల బాలకృష్ణ, లక్కీ వెంకన్న, పెసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు, గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, యలబంటి ఆనందం, అంగన్‌వాడీ సిబ్బంది మేరీ, పద్మ, జక్కా, వజ్రం, అప్పినబోయిన సరళ, ఆశావర్కర్, కృష్ణవేణి స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా.. పోరిక శ్యామల్ నాయక్ బృందం
కళాబృందానికి సత్కారం..



నవతెలంగాణ-ములుగు

ప్రజాసేవే పరమావధిగా భక్తిని పెంపొందించుటకు కళాకారుడు పోరిక శ్యామల్ నాయక్ బృందం కృషి చేస్తుంది.జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మంగళవారం జరిగిన కళాకారుల సమావేశంలో పోరిక శ్యామల నాయక్ మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించుటకు కృషి చేయుటలో భాగంగా ప్రజాసేవే పరమావధిగా సమాజాభివృద్ధి తన లక్ష్యంగా తన చివరి జీవన ప్రయాణాన్ని కొనసాగించుటకు సిద్ధంగా ఉన్నానన్నారు. భవిత శ్యామ్ పౌండేషన్ " ద్వారా తన సేవా కార్యక్రమాల్లో భాగంగా కలలను ప్రదర్శిస్తూ సమాజంలోని అస్పృశ్యత అంటరానితనం తొలగించుటకు అనగా పేద, ధనిక భావాలు తొలగించి అంతా ఒకటేనని సాటి చెబుతూ మానవులందరం సమానమని ప్రతి వారిలో ప్రవహించేది రక్తమేనని దానికి కేవలం ఎరుపు రంగు మాత్రమే కలిగి ఉండి మనుషుల మధ్య మనోభావాలు పరిపరి విధంగా ఉంటాయని వాటిని సమతుల్యంగా ఉంచి మనిషి మనిషికి మధ్య (భేదాలు లేకుండా) సేవా, దాన గుణాన్ని ఏర్పరచి ఐకమత్యంతో తమ అభివృద్ధితోపాటు, సమాజ అభివద్ధికి కృషి చేయాలని అన్నారు.గణపతి నవరాత్రుల సందర్భంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని అన్ని వీధులలో ముందుగా ములుగు జిల్లా కేంద్ర శివాలయం, బండారుపల్లి, ఇంచర్ల, ప్రేమ్ నగర్, మాధవరావుపల్లి, గొల్లవాడ ,పాపయ్యపల్లి తదితర కాలనీలో గణపతి మూర్తిని ప్రతిష్ఠించినప్పటినుండి రోజుకొక కాలనీలోని ప్రజలను భక్తి భావం వైపు మళ్లించుటకు గణపతి మండప ఆవరణలో తన బృందం సేవా కార్యక్రమాలు కొనసాగించగా ఆయా కాలనీల ప్రముఖులు పిట్టల రాజకుమార్, పెద్దమ్మతల్లి యూత్ అసోసియేషన్ సభ్యులు, నాంపల్లి స్వామి, రేష్మ, అలీమ్, రామంచి రానా ప్రతాప్ జంగిలి రవితేజ, లక్ష్మయ్య రాజు, ఎవన్ యూత్ సభ్యులు, బైకని సాగర్, వజ్జల లింగన్న , ఓదెలు మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మాజీ వార్డ్ మెంబర్ మాదం సాగర్, రాజిరెడ్డి,సమ్మిరెడ్డి, కిరణ్, రాగుల శంకర్, గంగిశెట్టి భాగ్యలక్ష్మి లింగమూర్తి దంపతులు హాజరై శ్యామ్ కళాబృందాన్ని సత్కరించి సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాబృందం సభ్యులు మహిళా గాయని భోగానంద వనమాల,వాయిద్య కళాకారుడు దూడపాక రాజేందర్, హీరాలాల్, సాంబయ్య పిట్టల రాజకుమార్, జయ్ తదితరులు ఉండగా వీరి కళా నైపుణ్యాలను వీక్షించిన ప్రజలు హర్షించి శ్యామల్ నాయక్ ఏ పదవి లేకుండా ఉంటేనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. రాజకీయ రంగంలో రాణించాలని కోరుకున్నట్లు పోరిక శ్యాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

భారతదేశంలోని సామాజిక సమూహం విశ్వకర్మలు
విశ్వకర్మల ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఆస్పత్రి ముందు జాతీయ రహదారిపై విశ్వకర్మల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలకతుర్తి రాజన్న ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూలమాల వేశారు. విశ్వకర్మలు అంతా ఐక్యమత్యంతో ఉండాలని, ప్రజలకు మంచి కార్యక్రమాలను నిర్వహించాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ పోరాటాన్ని తప్పుదోవ పట్టిస్తున్న హోంమంత్రి అమిత్‌షా
ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తప్పుదోవ పట్టిస్తున్నారని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య అన్నారు. ములుగు పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ర్యాలీనీ బస్టాండ్ నుండి ఏరియా హాస్పిటల్ మీదుగా పోస్ట్ ఆఫీస్ గాంధీ పార్క్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ ఈ పోరాటం భూస్వాములకు జాగిర్దారులకు బానిస వ్యవస్థకు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సాగిందన్నారు. ఈ పోరాటాన్ని మతోన్మాదులు హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జంగిల్ సుధాకర్, రాస రాజన్న, మామిడిశెట్టి చిన్న మల్లయ్య, ముక్కాల మల్లయ్య, సెవుల సమ్మయ్య, అయితే సూరయ్య బోయిన సాంబయ్య కామ రాయమల్లు, రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత మెరవాలి..పల్లెలు మురవాలి..



పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు..
మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ-ములుగు

గ్రామాలు అభిటవృద్ధి చెందితేనే దేశం ప్రగతి సాధిస్తుందని, ఆరోగ్యంగా ఉంటేనే దేశం కూడా సౌభాగ్యంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రం లోని కూరగాయల మార్కెట్ వద్ద స్వచ్ఛతా హీ-సేవ 2024 కార్యక్రమాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ములుగు గ్రామపంచాయితీ లో ఏర్పాటు చేసిన మహిళలకు, పురుషుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛతా హీ-సేవ 2024 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్ముడి కలలను నిజం చేసేందుకు స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో గతేడాది "స్వచ్ఛతా హీ- సేవా" కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2 వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలనే సంకల్పంతో అధికారులు ముందుకు సాగలన్నారు. అంతకుముందు "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమం పోస్టర్లను మంత్రి ఆవిష్కరించి, హాజరైన వారితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డీపీవో దేవరాజ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..







మంత్రి సీతక్క చేతులమీదుగా అధికారులకు ప్రశంసాపత్రాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు మంగళవారం అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డిలతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్లు జెండా ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఇటీవల వరదలు వచ్చిన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన అధికారులకు పలువురికి ప్రశంస పత్రాలు లభించాయి. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డి, తహసిల్దార్ సృజన్‌కుమార్ ఎంపిఓ శరత్ కుమార్ ఎస్సై కమలాకర్, సీఐ రవీందర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, వెటర్నరీ డాక్టర్ రాజశేఖర్‌లు ములుగు జిల్లా కార్యాలయంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

మంగపేట:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17వ తేదీని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై టివిఆర్ సూరి, సహకార వ్యవసాయ సంఘంలో చైర్మన్ తోట రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బద్రు, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వీరేందర్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్, అలేటి సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ దేవా నాగేందర్, టైపిస్ట్ భిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చ శేషగిరిరావు, అయ్యోరి యాణయ్యా ఇదాయతుల్లా, మండల రామకృష్ణ, బిజెపి నాయకులు పాముల పాష తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు

మంగపేట:

వరదల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించిన అధికారులకు ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలను అందించినట్లు ఎంపీడీవో భద్రు ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిసి వరదలు పోటెత్తిన సమయంలో విధుల్లో ఉండి ముంపు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండి వారిని శిబిరాలకు తరలించి సహాయక చర్యల్లో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి తులా రవి ఎంపీడీవో బద్రు, ఎంపీఓ శ్రీకాంత్, ఇన్‌ఛార్జ్ తహసిల్దార్ నాగ మల్లేశ్వర్‌రావు ఎస్సై టీవీ, ఏఈ అజయ్ ల సేవలను గుర్తిస్తూ వారికి సీతక్క ప్రశంసా పత్రాలను అందించినట్లు ఎంపీడీవో వెల్లడించాడు.

సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులదే ముఖ్యపాత్ర..





సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు

నవతెలంగాణ-వాజేడు:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులదే ముఖ్య పాత్ర అని మంగళవారం ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. వాజేడు మండలంలోని పేరూరు నుండి వాజేడు వరకు బైక్ ర్యాలీ తీసి, మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆచంటి ప్రసాద్ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తోట మల్లికా ర్జునరావు మాట్లాడారు. ఆనాడు రాచరిక పాలన నుండి విముక్తి పొందటం పోరాట ఫలితమే ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి నలబోయిన రవీందర్, కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, దాట్ల సత్యనారాయణ రాజు, దాట్ల చంటిబాబు, ఎస్కే ఖాజావలి, పాయం శివాజీ, యలం చిరంజీవి, నరేష్, రాంబాబు, శ్రీను, రొడ్డ శ్రీను, వెంకటేశ్వర్లు, బడే రాజు, కల్లూరి అంజి, బట్టి సంతోష్, లక్ష్మణ్, తోలం సమ్మయ్య, విజయ్‌లు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17వ తేదీని విలీన దినోత్సవంగా నిర్వహించాలి
సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

ములుగు:

సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ నైజాం నవాబును తరిమి కొట్టిన కమ్యూనిస్టులు, ప్రజా పోరాటాలను కనుమరుగు చేయాలనుకోవడం ఎవ్వరి తరం కాదన్నారు. నాటి పోరాటంలో ఏ మాత్రం పాత్ర లేని బీజేపీ పార్టీ ఈ కార్యక్రమాన్ని హైజాక్ చేసి కమ్యూనిస్ట్ పోరాటాలను భావితరాలకు తెలుపకుండా చేయడానికి ప్రయత్నించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ.అంజద్‌పాషా, సీపీఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, గోవిందరావుపేట మండలం కార్యదర్శి వడి సారయ్య, ఇంజం కొమురయ్య, బోడ రమేష్, జక్కుల అయిలయ్య, మాతంగి శ్యాంసుందర్, మామిడి నటరాజ్, కొండ కుమార్, మొలుగూరి రాంబాబు, తోట సంపత్, పరంసింగ్ , పైడయ్య జితేందర్, రవి,రాజు, సమ్మయ్య, మల్లయ్య, కవిత, సమ్మక్క, సారయ్య, లింగయ్య, రొంటాల రమేష్, భిక్షపతితదితరులు పాల్గొన్నారు.

అడవీలో చెట్లు కూలిన ప్రాంతాన్ని సందర్శించిన పీసీసీఎఫ్ విజిలెన్స్..

నవతెలంగాణ -తాడ్వాయి

గత నెల ఆగస్టు 31న సుడిగాలి, టోర్నడో తరహా లో భారీ సుడిగాలి వచ్చి లక్షకు పైగా చెట్లు కూలి, ప్రకృతి విధ్వంసం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు కూలిన చెట్ల గురించి పరిశోధన నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం పీసీసీఎఫ్ విజిలెన్స్ ఏలుసింగ్ నేరు, ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్‌జాదవ్, మిగతా ఫారెస్ట్ అధికారులతో కలిసివచ్చి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా మేడారంలోని నేలమట్టమైన చెట్ల, అటవీ ప్రాంతాన్ని చెట్టు చెట్టుకు తిరిగి పరిశీలించారు. చెట్లు ఎందుకు కూలాయి..? దానికి సంబంధించిన కారణాలు..? తదితర అంశాల గురించి ఫారెస్ట్ అధికారులతో చర్చించారు. జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు ఏవిధమైన చర్యలు చేపట్టాలనే విషయంలో ఫారెస్ట్ శాఖ అధికారులతో చర్చించారు. అంతు చిక్కని విపత్తుతో భారీ విధ్వంసం ఎలా జరిగింది, అనే సంఘటనపై పరిశోధనలు నిర్వహించారు. కేవలం రెండు గంటల్లోనే టోర్నాడో రీతిలో పెనుగాలులు విధ్వంసం సృష్టించిన విషయాన్ని ఆయన ఆశ్చర్యానికి గురయ్యారు. టోర్నాడో తరహా బలమైన గాలుల వల్లే ఇంత విపత్తు చోటు చేసుకుందని అభిప్రాయపడ్డారు. ఈకార్య క్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, తాడ్వాయి



ఎఫ్‌డీవో వజ్రారెడ్డి, ఏటూరు నాగారం ఎఫ్‌డీవో ఎస్.రమేష్, భూపాలపల్లి ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్‌డీవో జోగేందర్, ఎఫ్ఆర్ఓ లు కృష్ణవేణి, కోట సత్తయ్య, బాలరాజు, అబ్దుల్ రెహమాన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పరిష్కారానికి ఎస్‌టీయూ అండ..
సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ములుగు



మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్‌టీయూ అండగా ఉంటుందని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ళ మధుసూదన్‌లు తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్ ఆదర్శ పాఠశాలలో ఎస్‌టీయూ వెంకటాపూర్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ళ మధుసూదన్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి స్టేట్ టీచర్స్ యూనియన్ ఎప్పుడు ముందుంటుందన్నారు.

ఈకార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, ములుగు మండల అధ్యక్షుడు హమీద్, మహిళ కార్యదర్శి సుధారాణి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ చంద్రకాంత్‌కు ప్రశంసాపత్రం

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పోరిక చంద్రకాంత్ మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల సమయంలో డాక్టర్ చంద్రకాంత్ అందించిన సేవలకు గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు. కాగా డాక్టర్ చంద్రకాంత్ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అధికారులు అభినందనలు తెలిపారు.

బాల కార్మికుల చట్టాలు, ఉచిత న్యాయ సహాయంపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- ములుగు



విద్యార్థులు బాల కార్మికుల చట్టాలు, ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఇంచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాల గురించి, బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి, బాలకర్మికుల చట్టాల గురించి, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు కె.సబితా రాణి ,ఉపాధ్యాయలు టి.గాయత్రి దేవి, కె. సుమలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హాజరుకాని ఉపాధ్యాయుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి
మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రాజు

నవతెలంగాణ-గోవిందరావుపేట

గత ఆరు సంవత్సరాలుగా పాఠశాలకు హాజరుకాని జయదేవ్ అనే ఉపాధ్యాయునిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రావుపట్నం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రతికంఠం రవీందర్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రవీందర్ రాజు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో రెగ్యులర్ ఉపాధ్యాయునిగా చలామణి అవుతూ గత ఆరు సంవత్సరాలుగా వ్యక్తిగత రాజకీయ పలుకుబడితో జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ గ్రామ విద్యార్థులకు విద్యాబోధన చేయకుండా వృత్తికి ద్రోహం చేశారన్నారు. ఈవిషయమై పలుమార్లు అడిగిన ఫలితం లేకపోయిందని కొంతకాలం ఒక మహిళను తాత్కాలిక ఉపాధ్యాయురాలుగా నియమించి ఆమెకు తాత్కాలిక వేతనం చెల్లించడం జరిగిందన్నారు. ప్రతినెల ఏదో ఒక రోజు వచ్చి హాజరు పట్టికలో హాజర్ వేసుకొని జీతం తీసుకుని జిల్లా కేంద్రంలో ఉంటూ విలాసమంతమైన జీవితాన్ని గడుపుతూ మా గ్రామ పాఠశాలకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. విద్యాశాఖలో తాను ఆడిందే ఆట పాడిందే పాట అంటూ తనను ఎవరు ఏమి చేయలేరని జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు రాష్ట్ర మంత్రి అండదండలు తనకు పుష్కలంగా ఉన్నాయని మీకు చేతనైంది చేసుకోమని బెదిరించేవారన్నారు. ఇలాంటి ఉపాధ్యాయునిపై ఇప్పటికైనా శాఖా పరమైన చర్యలు తీసుకొని విధులు నిర్వర్తిస్తున్న చోట పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనియెడల గ్రామస్తులందరం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను మంగళవారం మండలం లోని పస్రా గ్రామం చౌరస్తాలో జాతీయ జెండాను బిజేపి మండల కన్వీనర్ మార్క సతీష్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి దేవేందర్‌ర్‌రావు, ఏనుగు రవిందర్ రెడ్డి, కొత్త సుధాకర్‌రెడ్డి, చందా జ్యోతి, నామవరపు విజయలక్ష్మి, మేరుగు సత్యనారాయణ, సాంసోత్ రాజన్ననాయక్, కర్ర సాంబశివరెడ్డి, కుమ్మరికుంట్ల సదానందం, ఏదునూరి రమేష్, జాడి వెంకట్, పసుల బాబురావు, భూక్యా సునిల్‌లాల్, రేండ్ల రాజ్‌భార్గవ్ యార్లగడ్డ నాగేశ్వరరావు, అమ్మ లింగయ్య సాబాది చంద్రారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మంగళవారం మండలంలోని పస్రాగ్రామంలో బిజెపి మండల కన్వీనర్ మార్కా సతీష్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్త సుధాకర్‌రెడ్డి, చందా జ్యోతి, నామవరపు విజయలక్ష్మి, మేరుగు సత్యనారాయణ, సాంసోత్ రాజన్ననాయక్, కుమ్మరికుంట్ల సదానందం, పసుల బాబురావు, భూక్యా సునీల్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు రూ.20 వేలు ఆర్థికసాయం

నవతెలంగాణ/వెంకటాపురం



నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స పొందుతున్న రాంబాబు వైద్య ఖర్చుల కోసం మహాత్మా చైతన్య వేదిక అధ్యక్షులు చిడెం రవికుమార్ మంగళవారం కుటుంబ సభ్యులకు రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆట్లూరి రఘురాం, బొల్లె సునీల్, బట్ట రాజేష్, కొప్పుల వినోద్, తదితరులు పాల్గొన్నారు.


రైతులకు బిల్లులు ఇవ్వాలి

నవతెలంగాణ-వెంకటాపురం

రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు తప్పనిసరిగా బిల్లును ఇవ్వాలని వ్యవసాయ అధికారి మహేష్ పురుగు మందులు, ఎరు వుల దుకాణం దారులకు సూచించారు. మంగళవారం మండలం లోని షిర్డీ సాయి, అయ్యప్ప ట్రేడర్స్ పెస్టిసైడ్ షాప్‌ను తనిఖీ చేశారు .

ఉచిత వైద్య శిబిరం.. మందులు పంపిణీ..

నవతెలంగాణ-మంగపేట:



మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పూరేడుపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చుంచుపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున తెలిపారు. పూరేడుపల్లిలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభించిందని తెలిపారు. గ్రామంలోని 42 మందికి వైద్య పరీక్షలు జరపగా నలుగురు జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పీహెచ్ ఎస్.శైలజ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కార్మెల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండల కేంద్రంలో గల కార్మెల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ లిజ్ బెత్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11న జనగామ ప్రెసిడెంట్ హై స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపికలో పాఠశాలకు చెందిన ఆర్ అక్షయ్ జి కౌశిక్ డి నిత్యశ్రీ డి రక్షిత లు ప్రతిభను కనబరచడంతో ఈనెల 21 నుండి 23 వరకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదిగి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాణా ప్రతాప్, రమేష్, దేవీలను అభినందించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తహశీల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మగాని రమేష్ రేషన్ షాపు వద్ద అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో 6 గ్యారంటీల్లో భాగంగా 500 గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు ఉన్నాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రాకేష్, పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని బొంతగాను నాగరం, సోలిపురం, అంకు శాపూర్, జగ్గయ్యపేట, గ్రామాలలో నిరుపేదలు పలు రకాల వ్యాధులతో బాధ పడుతుండగా,వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా దాదాపు 1,20,000 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన చెక్కులను బాధితులకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ చెక్కులను మంజూరు చేయించిన నాగపురి కిరణ్‌కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్తంభించిపోయిన కార్మిక శాఖ సేవలు

సిస్టం అప్డేట్ కొరకు అంటున్న అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



కార్మిక శాఖ ద్వారా కార్మికులకు అందిస్తున్న వివిధ సేవలు దాదాపు పది రోజులుగా స్తంభించిపోయాయి. మీసేవ మరియు డిపార్ట్మెంట్ ద్వారా అందిస్తున్న సర్వీసులు ఆగిపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కార్మిక శాఖ ద్వారా అందించే వివాహ, ప్రసూతి ప్రయోజనము లాంటి సంక్షేమ పథకాలు ఆగిపోవడంతో సంబంధిత లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించి సంబంధిత వెబ్ సైట్స్ వాడుకలోకి తెచ్చి పనులు అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఇట్టి విషయమై జిల్లా కార్మిక శాఖ అధికారి ఆర్.కుమారస్వామిని సంప్రదించగా వివిధ ప్రభుత్వరంగ శాఖల వెబ్ సైట్స్ అన్ని కూడా అప్డేట్ చేయడం కొరకు నిలిపివేశారని అన్నారు. శాఖా పరమైన పనులు పూర్తయిన వెంటనే యథావిధిగా సర్వీసులు అందిస్తామన్నారు.

ఎస్సీ కాలనీలో మహా అన్నదానం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకుని శ్రీ వినాయక మండపంలో శ్రీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పది రోజుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంకితభావంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలి

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

డెంగ్యూ విషజ్వరాల నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్ అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. బి. రవీంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. తదితర విభాగాలు, పరిసరాలను పరిశీలించారు. ఓపీ, విషజ్వరాల కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. మెరుగైన వైద్యం అందించినపుడే వైద్యులుగా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, రోగుల మన్ననలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి రవీందర్ గౌడ్, జిల్లా ఉప వైద్యాధికారి డా. సుధీర్ కుమార్, డా. శ్రీదేవి, ఇమ్యునైజేషన్ జిల్లా అధికారి డా. స్వర్ణలత, ప్రోగ్రాం ఆఫీసర్ మల్లికార్జున్, స్థానిక వైద్యాధికారి కమల్ హసన్, ప్రభాకర్, రమాదేవి, సీహెచ్ఓ సాంబయ్య, రాంకిషన్, శ్యాంసుందర్, సూపర్ వైజర్లు సులోచన, సుజన, రజిని, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం కలెక్టరేట్లోని తమ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినట్లు వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి.రవీందర్ తెలిపారు. విశ్వకర్మ ఐదు కులాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఐల సోమనరసింహ చారి, సంపత్ చారి, అయిలా శంకర్, మల్యాల జనార్దన్, శ్రీనివాసచారి, అయల వెంకటేశ్వర్లు, రంగు నరసింహ చారి, అనంతోజు బ్రహ్మచారి, గుడి కందులప్ప, పెట్రోజు సోమేశ్వర చారి తదితరులతోపాటు తమ కార్యాలయ సిబ్బంది ఆర్.కిరణ్, కుమారస్వామి, శేఖర్, సురేష్, గణేష్, రోహిత్ తదితరులు విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారని వివరించారు.



బచ్చన్నపేట : మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో.వెల్దుర్తి శ్రీనివాస్ చారి, వలబోజు భాస్కరాచారి, ఉప్పలోజు నరసింహ చారి, మేడోజు యాదగిరి,మునిగంటి కష్ణ, మునిగంటి, ధర్మచారి, వలబోజు భాస్కరాచారి(కట్కూర్), మండలోజు కష్ణమూర్తి, మండలోజు శ్రవణ్ కుమార్, ఐళ్ల శ్రీకాంత్ చారివలబోజు, సాయినాధాచారి, మండలోజు అమర్, తంగళ్ళపల్లి రమేష్, మునిగింటి భాస్కర్,వలబోజు సాంబయ్య చారి,ఉప్పలోజు అభిషేక్, ఉప్పలోజు సేన , నారోజు రాజు ,తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండల కేంద్రంలోని కామారెడ్డిగూడెం విశ్వకర్మలు విశ్వకర్మ జయ ంతిని ఘనంగా నిర్వహిం చారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోరోజు సోమయ్య చారీ,ఉపాధ్యక్షులు తుడిమిల్ల మహేంద్రచారి, ఆకవరం నర్సింహ చారి సంఘ సభ్యులు మురళి ,వీరబ్రహ్మచారి, రాజు,చంద్రసేన,నరసింహ చారీ,(శీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : విశ్వకర్మ జయంతి మహోత్సవం వేడుకలను విశ్వబ్రాహ్మణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి ఆధ్వర్యంలో హ మండల కేంద్రంలో గల పంచ గుళ్ళలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతి మహోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంగం మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్ర చారి, సహాయ కార్యదర్శి ఆరేంద్ర అరవింద్, కడారి లక్ష్మయ్య , కొండోజు వినయ్,మారోజు బిక్షపతి, మంచోజు యాదగిరి, కొండోజు సోమన్న చారి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు అవమానం

నవతెలంగాణ-నర్మెట్ట

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి జాతీయ జెండాను మండల అధ్యక్షుడు రంగు మురళి మంగళవారం ఆవిష్కరించారు. జెండా ఎత్తి బీజేపీ నాయకులు ఎక్కడి వారు అక్కడికి వెళ్లిపోయిన కొద్ది సేపటి లోనే జెండా సుమారు మూడు అడుగుల కిందకి జారిపోయింది. నరేంద్రమోదీ సాక్షిగా నర్మెట్ట ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండాకు అవ మానం జరిగిందని స్థానికులు చర్చించు కున్నారు. బీజేపీ నాయకులు మధ్యాహ్న సమయం లోనే జాతీయ జెండాను అక్కడి నుండి తొలగించారు.



తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలానికి నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మైపాల్ రెడ్డిని రెడ్డి సంఘం నాయకులు శాలువలతో సన్మానించి స్వీట్ తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి,జిల్లా సలహాదారు నర్రా మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి , కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా రాజ్ కుమార్

నవతెలంగాణ జఫర్‌గడ్

బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా మండలంలోని తిమ్మా పురం గ్రామానికి చెందిన పెంతల రాజ్ కుమార్ గారిని నియమిస్తు న్నట్లు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ శాసన సభ్యులు తాటికొండ రాజయ్య ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా ఈ పదవి కట్టబెట్టిన డాక్టర్ రాజయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో టిఆర్ఎస్ అభ్య ర్థులను గెలిపించే విధంగా తెలియ జేశారు. మా ఎన్నికల సహకరి ంచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

రేషన్ బియ్యం అమ్ముకుంటే చర్యలు తప్పవు : తహశీల్దార్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు అమ్ముకుంటే చర్యలు తప్పవని తహసిల్దార్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల కమ్మగాని రమేష్ గౌడ్ రేషన్ షాపును సందర్శించిన తహసిల్దార్ శ్రీనివాస్ రేషన్ బస్తాలను, నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యం అందించాలని సూచించారు. రేషన్ బియ్యం తీసుకున్న వెంటనే లబ్ధిదారులు అమ్మిన, ఇతరులు రేషన్ బియ్యం కొన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ బియ్యం అమ్ముకునే లబ్ధిదారుల రేషన్ కార్డును తొలగిస్తామని హెచ్చరించారు. రేషన్ షాపుల్లో ఎలాంటి ఇబ్బందులు కలిగిన సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీసీ లక్కీడ్రాలో విజేతల ఎంపిక



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళా ప్రయాణికుల్లో విజేతలను ఎంపిక చేసేందుకు మంగళవారం లక్కీ డ్రా నిర్వహించారు. డీలక్స్ బస్సులలో ప్రయాణికుల్లో ముగ్గురు మహిళా ప్రయాణికులను విజేతలుగా ఎంపిక చేశారు. మొదటి విజేతగా ఘట్కేసర్ కు చెందిన శ్రేయ భవాని, రెండవ విజేతగా హైదరాబాద్కు చెందిన స్వాతి, మూడవ విజేతగా పరకాలకు చెందిన అనితలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ స్వాతి, ఆఫీస్ సూపర్నెంట్ యాదమణి రావు, యాకయ్య, మేనేజర్ ఎడిసిలు ఎంఎస్ రాజు, టీవీఎస్ రెడ్డి, ప్రయాణికులు పాల్గొన్నారు. డీలక్స్ బస్సులో ప్రయాణించిన మహిళా ప్రయాణికులు వారి ప్రయాణం అనంతరం టికెట్ పై వారు ఊరు పేరు, సెల్ నెంబర్ రాసి బస్సులోని బాక్సుల్లో వేయాలని, విజేతలైన మహిళలకు త్వరలోనే బహుమతులను అందజేస్తామన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పాలకుర్తి

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించిన ప్రదేశంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు మండల కేంద్రంలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి

నవతెలంగాణ-సుబేదారి

శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించినారు. కలెక్టరేట్ లో మంగళవారం ఉదయం 10.30 గంటలకు హనుమకొండలోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎఫ్ఎసి లక్ష్మణ్ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల అలంకరణ, జ్యోతిప్రజ్వలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లోజు కష్ణమూర్తి, శంగారపు వెంకటేశ్వర్లు, సిద్ధోజు వీరాచారి, రుద్రోజు మనీంద్రనాద్, శంగారపు భాస్కరాచారి,డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, కె. వెంకటరమణ, పాలనా అధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మండలంలోని నీరుకుళ్లలో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ఆరాధన మహోత్సవం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సలేంద్ర వినోద్ ఆచార్యులు, ఉపాధ్యక్షులు ఉప్పునూతల అన్నమాచారి, కోశాధికారి శ్రీనివాసచారి, ఉప్పునూతల కోటి లింగాచారి, పొనుగోడు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని వక్రీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుకుంటూ ఉండగా, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తూ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం బాసాని నవీన్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజ్, కోమటి రాజశేఖర్, మేకల సుమన్ పాల్గొన్నారు.

నిమజ్జన వేడుకల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల ఘర్షణ

నవతెలంగాణ-శాయంపేట

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు మధ్య ఘర్షణ జరిగిన సంఘటన సోమవారం రాత్రి మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ప్రగతి సింగారం గ్రామంలో గణేష్ ప్రతిమను ట్రాక్టర్ పై గ్రామంలో ఊరేగిస్తుండగా, ట్రాక్టర్‌కు అమర్చిన సౌండ్‌బాక్సులో బతుకమ్మ పాటలు వస్తుండగా మహిళలు కోలాటం ఆడుతున్నారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు బతుకమ్మ పాటలు ఆపి, కాంగ్రెస్‌పాటలు పెట్టడంతో మహిళలు కోలాటాన్ని నిలిపివేశారు. ఈ క్రమంలో గణేష్ ఉత్సవాలలో కాంగ్రెస్ పాటలు పెట్టవద్దని, బతుకమ్మ పాటలు పెట్టాలని బిఆర్ఎస్ నాయకులు తెలుపగా ఇరు వర్గాల మధ్య వాగ్వివాదాలు జరిగి ఘర్షణ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ జిల్లా నాయకుడు రఘుపతి రెడ్డిని వెనుక నుండి నెట్టి వేయడంతో కింద పడిపోయాడు. విషయం కాంగ్రెస్ నాయకులకు తెలియడంతో హుటా హుటిన అక్కడికి చేరుకొని బిఆర్ఎస్ నాయకుల పై దాడి చేశారు. దీంతో మునుకుంట్ల ఉమేష్ భుజానికి గాయమైంది. ప్రగతి సింగారంలో గొడవ జరుగుతుందని సమాచారం తెలుసుకున్న ఎస్సై ప్రమోద్ కుమార్ సిబ్బందితో అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి అక్కడి నుండి పంపించి వేశారు.

పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు కూడా పోలీస్ బలగాలతో గ్రామానికి చేరుకొని ఎస్సై ప్రమోద్ కుమార్ తో కలిసి రాత్రి వేళల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా, తెల్లవారే వరకు గ్రామంలోనే బందోబస్తు నిర్వహించారు. మంగళవారం బిఆర్ఎస్ నాయకులు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాంగ్రెస్ నాయకుల పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు

పోలీసుస్టేషన్‌లో రెండు వర్గాల ఫిర్యాదు

కౌన్సిలింగ్ ఇచ్చిన డీసీపీ రవీందర్

12 మందిపై కేసు నమోదు

బిఆర్ఎస్ నాయకుల పై ఫిర్యాదు చేశారు. ప్రగతి సింగారంలో జరిగిన కాంగ్రెస్ బిఆర్ ఎస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తెలుసుకున్న డిసిపి రవీందర్ శాయంపేట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆదేశించిన ఘర్షణకు దిగడం మంచిది కాదని, ఇలాంటి సంఘటనలు పునరావతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రగతి సింగారం గ్రామంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో రాజకీయ ప్రకంపనలు చెలరేగుతున్నాయి. దసరాఉత్సవాల్లో,రాబోయే స్థానికసంస్థల ఎన్నికలలో గ్రామంలో ప్రశాంత వాతావరణ నెలకొనడానికి పోలీసులు ముందస్తుగా బలగాలతో మోహరించాలని గ్రామస్తులు చర్చించుకోవడం గమనార్హం.

12 మంది పై కేసు నమోదు

ప్రగతి సింగారం గ్రామంలో గణేష్ నిమజ్జన ఊరేగింపులో ట్రాక్టర్ కు అమర్చిన సౌండ్ బాక్స్ లో పాటలు పెట్టే క్రమంలో జరిగిన గొడవలో 12 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ తెలిపారు. వీరిలో పోతు రమణారెడ్డి, మునుకుంట్ల ఉమేష్, రవి, మాదాసి సతీష్, దూలం నాగరాజు, మసికె లక్ష్మీపతి, బోనెపల్లి రఘుపతి రెడ్డి, వైద్యుల వెంకటరెడ్డి, కూరాకుల రాజు, చింతం రాజు, మోరే రాజయ్య, శ్రీనులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

ప్రజా పాలన సందర్భంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రజా పాలనను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో రాములు, పోలీస్ స్టేషన్ లో సిఐ గట్ల మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, పాలకుర్తి రైతు వేదిక ముందు ఏఈఓ జాటోతు రాధిక, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ సంతోష్‌రెడ్డి, దేవస్థానంలో ఈవో మోహన్ బాబు, మిషన్ భగీరథ కార్యాలయంలో డిఈ సంధ్యతో పాటు మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పథకాలను ఎగురవేశారు, మండలంలోని గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ....

రాష్ట్రంలో ప్రజా పాలనను పురస్కరించుకొని చేపట్టిన జెండాపండుగలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో కలిసి కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ లు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, చక్రాల రఘు, బైరు భార్గవ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, కమ్మగాని పుష్పలీల, ఐలేష్, భాస్కర్ నాయక్, మనమ్మ భాస్కర్, హరీష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ రామస్వామి 145వ జయంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇవి పెరియా రామస్వామి 145వ జయంతిని న్యూ లయోలా హై స్కూల్ హన్మకొండలో, నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా వీసీకే పార్టీ తెలంగాణ అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, కాజీపేట రైల్వే జేఏసీ అధ్యక్షులు కొండ్రు నర్సింగరావు, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, జర్నలిస్ట్ చిలువేరు శంకర్ పాల్గొని పెరియార్ రామస్వామి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, మామిడి రాకేష్, అనిశెట్టి సాయి తేజ, అమ్రిన్ నాగలక్ష్మి, శిరీష, మాధవి, ప్రసన్న, సునీత, ఫర్హాత, నాజియా, స్వప్న రాణి , స్వప్న వాజిద్ అలీ, శ్రీనివాస్, అనిల్, కేడల ప్రసాద్ , సాత్విక, సింధుజ, శాలిని తదితరులు పాల్గొన్నారు.



9
నవతెలంగాణ
జయశంకర్ భూపాలపల్లి
బుధవారం సెప్టెంబర్ 18, 2024

రేపు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల పోటీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల మైదానంలో రేపు(గురువారం) క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ దేవానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ -14, అండర్ 17 విభాగాలలో క్రీడా పోటీల నిర్వహణ, మండల స్థాయి జట్ల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకోవాలని అన్నారు. ఈ క్రీడలకు జిల్లాస్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ కార్యదర్శి ఎస్ రమేష్ పాల్గొననున్నారు. మండల కన్వీనర్ జి పూర్ణిమ పిడి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తారని అన్నారు. మండలంలోని పిఈటీలు, పిడిలు క్రీడాభిమానులు అందరూ పాల్గొనాలని దేవా నాయక్ తెలిపారు.

ఉచితంగా కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నట్టు ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కంటి ఆపరేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది కంటి అద్దాలు ఉచితంగా ఇస్తారని అన్నారు. అలాగే బస్సు సౌకర్యం కూడా ఉందని, ఎవరైనా కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఉంటే 9391075767లో సంప్రదించాలని కోరారు.

మాజీ జెడ్పీటీసీ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ లింగమల్ల దుర్గయ్య తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహాదేవపూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగని అశోక్, కాటారం మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

గోదావరి నదీ హారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజు గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ముఖ్య అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో, గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మాజీ ధర్మకర్త శ్యాంసుందర్ దేవుడా, దేవస్థానం సిబ్బంది, కాళేశ్వరం గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి తగ్గిన వరద

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు తగ్గడంతోపాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో కూడా వర్షాలు తగ్గడంతో ప్రాణహిత, గోదావరి నదుల నీటి ప్రవాహం తగ్గు ముఖం పట్టి ప్రవహిస్తున్నాయి. దీంతో మంగళవారం 1లక్ష48వేల950 క్యూసెక్కుల వరద రాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రవాహ తీవ్రతను భారీ నీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

ఓటర్ జాబితా అభ్యంతరాలపై సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

స్థానిక సంస్థల ఎన్నికలకు చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే వెంకటేశ్వర్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించుటకు గాను రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో ఈనెల 19న ఉదయం 11:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామపంచాయతీలను ఓటరు జాబితాలను ప్రకటించినట్లు వెల్లడించారు. అభ్యంతరాలు ఉంటే సమావేశంలో తెలియజేయాలని పేర్కొన్నారు. సమావేశానికి రాజకీయ పార్టీల అధ్యక్షులు గాని పార్టీ ప్రతినిధి సమావేశంలో హాజరుకావాలని తెలిపారు.

రాజ్ సడవల్‌కు ఎమ్మెల్యే సత్కారం

నవతెలంగాణ-మహాదేవపూర్



సోమవారం గణపతి నిమజ్జనం సందర్భంగా ధర్మ జాగరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి గణేష్ చౌక్‌లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామానికి చెందిన రాజ్ సడవల్‌ను సన్మానించి చిరు సత్కారం, అవార్డు అందజేశారు.

పురపాలక సంఘ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ ప్రజా పరిపాలన సందర్భంగా పురపాలక సంఘ కార్యా లయంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గండ్ర హరీష్, కౌన్సిల్ సభ్యులు నూనె రాజు, బద్ది సమ్మయ్య, ముంజంపల్లి మురళీధర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అమరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమిద్దాం'

నవతెలంగాణ- రేగొండ





భారత కమ్యూనిస్టు పార్టీ రేగొండ మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని కొత్తపల్లి, రూ పిరెడ్డిపల్లిలో గ్రామాలలోని ఎడనుతుల చిన్నారెడ్డి పం చగిరి చాందయ్య స్థూపంల వద్ద జెండా ఎగిరేసే వేడు కలను జరుపుకున్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతికుమార్ ముఖ్య అతిథిగా హాజరై వారి స్థూపాలకు పూలమాలతో నివాళులర్పించి మాట్లా డారు. నాడు నైజాం నవాబు దొర గడియలను కూల్చి న చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. దున్నే వాడికి భూమి కావాలని సాగిన ఈ పోరాటంలో నాలుగు వేల మంది కామ్రేడ్స్ ప్రాణాలు కోల్పోవడం జరిగినది నైజాం కబంధ హస్తాల నుండి మూడువేల గ్రామాలను విముక్తి కలిగించడం జరిగిందన్నారు. ఈ పోరాటానికి నాయకత్వం రావి నారాయణరెడ్డి బుద్ధం ఎల్లారెడ్డి మగ్దుంమొయుద్దీన్ షేక్ బందగి, చిట్యాల ఐలమ్మ ఆరుట్ల కమలాదేవి, మన పరకాల ప్రాంతం నుండి చెడనుతుల చిన్నారెడ్డి, గుల్లే అబ్బయ్య, పంచగిరి చాం దయ్య, జెట్టి రామన్న వేలాదిమంది పరకాల ప్రాంతం నుంచి పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుల ఆశయాల సాధన కోసం పాటుపడతామని అన్నారు. జిల్లా సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, గుంటి చంద్రమొగిలి. రేగొండ మండల కార్యదర్శి పెంట రవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు రాజేందం, తెలంగాణ సాయుధ పోరాట వారసురాలు ఎడనుతుల చిన్నారెడ్డి కూతురు మామిడాల ఉమాదేవి, మార్క రామన్న, ఎడ్ల రాజయ్య చక్రపా ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ :

తెలంగాణ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమం కొనసాగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 17న విలీన దినోత్సవం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన యోధుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని, రైతాంగ సాయుధ పోరాటాన్ని ఈ ప్రభుత్వాలు వక్రీకరిస్తున్నాయని మండి పడ్డారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అసలైన వారసులు కమ్యూనిస్టులేనని. రాబోయే రోజుల్లో వారి ఆశయాలతో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా నాయకులు కొరిమి సుగుణ, మాతంగి రామచందర్, నేరెళ్ల జోసెఫ్,లోకిని రమేష్, దేవా,వనిత,గడ్డం స్వరూప, రక్షిత, రజిత, చారి, కర్ణకర్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి లాభాలను ప్రకటించాలి

నవతెలంగాణ -కోల్ బెల్ట్

2023 24 ఆర్థిక సంవత్సరం సింగరేణి లాభాలను తక్షణమే ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో లాభాలలో 35 శాతం కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేపు గురువారం జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. వరద బాధితుల సహాయార్థం కార్మికులకు చెప్పా పెట్టకుండా బేసిక్ నుండి కట్ చేయడం కాకుండా వారి ఇష్టానుసారం ఎంత విరాళం ఇస్తే అంత తీసుకోవాలి తప్ప, ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడం సబబు కాదన్నారు. టీబీజీకేఎస్ హయాంలో జాతీయ సంఘాలు పోగొట్టిన డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్‌తో పాటు అనేక కార్మిక హక్కులు సాధించడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటూ, సతమతమవుతుంటే కార్మిక సంఘాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మధు, అవినాష్, నరేష్, సురేష్, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా సామల శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా శ్యామల శ్రీనివాస్ ఎన్నిక ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర టీయూడబ్ల్యూజే ఐజేయు ఎగ్జిక్యూటివ్ సమావేశంలో టి యు డబ్ల్యూ జె ఐజేయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ, రామ్ నారాయణ కలిసి ఎన్నుకున్నట్లు టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్ తెలిపారు. గతంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సేవలందిస్తున్నందుకు గుర్తించి రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న సంఘం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అన్నారు. పనిచేస్తున్న జర్నలిస్టుల హెల్త్ సమస్య లపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారికి సేవలు చేసే విధంగా హెల్త్ కమిటీ పనిచేస్తుందని అధ్యక్ష కార్యదర్శులు విరాహత్ అలీ,రామ్ నారాయణ అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, శామంతుల శ్యామ్‌కుమార్‌కు భూపాలపల్లి జిల్లా శాఖకు తెలంగాణ హెల్త్ కమిటీ నూతన సభ్యుడు సామల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

అమరుల త్యాగాలను స్మరించుకునేందుకే తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారులు అమర వీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు అయిపోద్దీన్ మాట్లాడుతూ ఎంతోమంది యోధుల పోరాటంతో నిజాం, రజాకారుల నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని, నిజాం పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులు, పోరాటాలు, మహిళల మీద జరిగిన దాడులు, పరకాల, బైరాన్ పల్లి, నిర్మల్ ఘటనలను స్మరించుకుంటూ, ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, కొమరం భీం, దొడ్డి కొమ రయ్య రాంజీ గోండు, కొండా లక్ష్మణ్ బాపూజీ, ఎందరో ఉద్యమకారులు నిజాంకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఆన్కారి ప్రభాకర్ కే ప్రవీణ్ కుమార్ జాడి గట్టయ్య ఇషాద్ అహ్మద్ వామన్ రావు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

10

నవతెలంగాణ

వరంగల్-ములుగు

బుధవారం సెప్టెంబర్ 18, 2024



సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని దేవిలాల్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కుమారుడు చేతన్ ప్రథమ వర్ధంతి సం దర్భంగా హనుమకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేఆర్ నాగరాజు, డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అత్యంత ఆప్త మిత్రుడైన శ్రీనివాస్ నాయక్ కుమారుడు చిన్న వయసులో చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. చేతన్ వర్ధంతి సందర్భంగా వద్ధాశ్రమంలో వారికి భోజనం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి సాంబయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, జిల్లా కిసాన్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం, హసన్ పర్తి అధ్యక్షులు మహేందర్ రెడ్డి బ్లాక్ సెల్ తిరుపతి, ఖిలావరంగల్ విజయ్ ప్రకాష్, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - నెక్కొండ

విద్యారంగంలోని ఉపాధ్యాయ రంగ సమస్యలను తక్షణం పరిష్క రించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వర్కలా పరుశములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుసు నర్సయ్య కోరారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. విద్యారంగ సమస్యలపై డిఈఓ చర్చించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నరసయ్య తెలిపారు. కార్యాలయంలో ఏఎంఓ సజన్ తేజ కలిసి మాట్లాడినట్లు చెప్పారు. డీఈవోను కలిసిన వారిలో సంఘం సహధ్యక్షులు పుల్ల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు విజయకుమార్ తదితరులున్నారు.

ఎన్ కౌంటర్‌లను వెంటనే నిలిపివేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో జరుగుతున్న ఎన్ కౌంటర్ లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గవిచర్ల క్రాస్ రోడ్డులో న్యూ డెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు ఆధ్వర్యంలో తెలంగాణ సంస్థానాన్ని సెప్టెంబర్ 17న ఇండియాలో విలీనం చేయడన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా న్యూ డెమోక్రసీ నాయకులు గంగుల దయాకర్, బండి కోటేశ్వరరావు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం నిజం నిరంకుశ పాలనకు, భూస్వాములకు వ్యతిరేకంగా నాడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం విజయవంతం అవుతున్న సమయంలో నిజాం నవాబు నాటి కాంగ్రెస్ ప్రభుత్వంతో కుమ్మక్కై సాయుధ పోరాటాన్ని ఊచకోతతో అణిచి వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాటి విద్రోహ దినాన్ని ప్రజా పాలన రోజుగా జరుపాలని పిలుపునిచ్చిందని కానీ ప్రజా పాలన అంటే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు ఉంటాయని కూడా చెప్పి ఎన్ కౌంటర్ హత్యలకు తెరలేపిందన్నారు. ఇప్పటికైనా బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరిబాబు, రంజిత్, సాంబయ్య, ఇనుముల కష్ణ, శరత్, మహేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు వీరన్నకు నివాళి

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని ఏ బి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య పెద్ద వీరన్న అనారోగ్యంతో మతిచెందగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం వీరన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరన్న మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబి తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోతు రవీందర్ నాయక్, మండల ఎస్టీ సెల్ నాయకులు కిషన్ నాయక్, గ్రామ సీనియర్ నాయకులు శ్రీనివాస్, చెరువు కొమ్ము తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బావుసింగ్ నాయక్, వారితోపాటు సోమారం మాజీ ఎంపీటీసీలు ఎస్కే మహ్మద్ అలీ, సరోజిన, వాణిజ్య సెల్ నాయకులు మహేష్, ఏబి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజీనామా చేయాలి : బీజేపీ

నవతెలంగాణ - పర్వతగిరి

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించలేకపోయినా ఎమ్మెల్యే కేఆర్ నాగారంజు వెంటనే రాజీనామా చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. వర్ధన్నపేట లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం కార్యక్ర మంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్ర మంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే సహా కాంగ్రెస్ నాయకులు జాతీయ గీతాన్ని అవమానపరిచారని అన్నారు.

ప్రజా పాలనలో రాష్ట్ర పురోగతి

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచిన నేపథ్యంలో రాష్ట్రం మరింత పురోగతి సాధించడం జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచి ప్రజల ఆశీర్వాదంతో దిగ్విజయంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తు ప్రగతి పథంలో తెలంగాణను అభివద్ధిలో తీసుకపోతున్న దిశ లో భాగంగా ఈ ప్రజాపాలన దినోత్సవం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్‌కుమార్, పట్టణ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నతో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలం గాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ కరుణాకర్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పాక రమేష్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి వి.ఉదయ్ రాజ్ మండలంలోని ఏనుగల్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో మండల నోడల్ అధికారి జి లింగారెడ్డి తదితరులు ఘనంగా జెండా ఆవిష్కరణలు జరిపారు.

ఖానాపురం : మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలతో పాటు 20 గ్రామ పంచాయతీల





పరిధిలో అధికారులు జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి నిరంకుశ పాలన నుండి విముక్తి లభించిన సెప్టెంబర్ 17న లభించిందని, తెలంగాణ విమోచన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కార్యాలయాలలో ఎగురవేసినట్లుగా అధికారుల పేర్కొన్నారు. ఎంపీడీవో ఈగల భారతి, పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పృథ్వీరాజ్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా లేబర్ కాలనీలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హై స్కూల్ లో కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా విద్యార్థుల జాతీయ గీతాలాపన చేయించి సెప్టెంబర్ 17 కు ఉన్న ప్రాధాన్యతను పాఠ శాల కరస్పాండెంట్ శశిధర్‌రెడ్డి







విద్యార్థులకు వివరిం చారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా పలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్నత అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహిం చారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కష్ణ, స్థా నిక పోలిస్ స్టేషన్‌లో ఎస్సై ప్రశాంత్ బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింహ మూర్తి, మండ లంలోని గ్రామపంచాయతీ లలో ఉన్నత అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను నిర్వహించారు.

సీపీఐ ఆధ్వర్యంలో విలీన దినోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం శివనగర్‌లోని తమ్మెర భవన్ లో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. నాడు ప్రజల ధన మానప్రాణాలకు రక్షణ లేదని, నైజం మూకలు ప్రజలను చిత్రహింసలకు గురిచేసాయన్నారు. ఈ క్రమంలో ఆంధ్ర మహాసభ ఏర్పడి వీరోచిత పోరాటాలు చేస్తూ 1 లక్షల ఎకరాల భూములను ప్రజలకు పంచడం జరిగిందన్నారు ప్రపంచంలో ఎక్కడ ఇంతటి ఘన పోరాటం జరగలేదని ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంపిణీ చేయలేదన్నారు. పార్టీ నాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, దండు లక్ష్మణ్, ల్యాదల్ల శరత్, యాకుబ్, దామెర క్రిష్ణ, రాజు, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ లో...

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం కాశీబుగ్గలో బీజేపీ సీనియర్ నాయకుడు సముద్రాల పరమేశ్వర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణ రావు, షోయబుల్లా ఖాన్, తదితర సాయుధ పోరాట యోధులు కవులు సాహితీవేత్తల పోరాట ఫలితంగా తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందన్నారు. నాటి భారత హెూం మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలకులపై జరిపిన తిరుగుబాటు చర్యకు నైజం ప్రభుత్వం తలవంచడంతో సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. పార్టీ నాయకులు సిద్ధోజు శ్రీనివాస్, మెరుగు ప్రకాష్, నాగవల్లి సునీల్, పెరుమళ్ళ లక్ష్మణ్, గుర్రం సత్యనారాయణ, రఘునాచారి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

శుద్ధమైన తాగునీటితో ఆరోగ్యం

ఆర్డీఎఫ్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ - నెక్కొండ

శుద్ధమైన తాగునీటితో ఆరోగ్యంగా ఉంటారని ఎస్అండ్ పీ గ్లోబల్ సీఎస్ఆర్ ఫండ్స్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మండలంలోని రెడ్లవాడ ఆర్డీఎఫ్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాలకు మంచినీటి శుద్ధి పథకాన్ని బహూకరించడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దష్ట్యా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ప్రతినిధులకు పాఠశాల యాజమాన్యం కతజ్ఞతలు తెలిపి, అభినందించారు. అనంతరం అన్నదానం చేసి, పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ, స్పోర్ట్స్ మెటీరియల్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రాచకొండ అశోకచారి, విష్ణు, ప్రధానోపాధ్యాయులు చేరాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్

నవతెలంగాణ -మరిపెడ



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లత్రాప్రతాప్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో మరిపెడ మహిళ వికాస సంఘం వార్షిక మహసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళలు గ్రూపు లీడర్ లాగా ఉంటూ, వారు అనేక రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు సాగాలన్నారు. అనాధ పిల్లలు అనాధ వృద్ధుల గురించి సంవత్సరం ఆడిట్ రిపోర్ట్స్ గురించి చరించారు. ఈ కార్యక్రమంలో ఉమేన్ కో-ఆర్డినేటర్లు గోపు జ్యోతి. సుజాత, అమూల్య మండలం కో-ఆర్డినేటర్ గంధశిరి ఉపేంద్ర, సహా కో-ఆర్డినేటర్లు జుజ్జురి ఉపేంద్ర, దోనెకెన ఉపేంద్రలు పాల్గొన్నారు.

కొత్తల(పెద్దల)పండగ కు సెలవు మంజూరు చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఇటీవల ఉమ్మడి మండల కేంద్రంలో 'ఆదివాసీ దోర పటేళ్ల సంఘ నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని సెప్టెంబర్ 18 న ఉమ్మడి కొత్తగూడ మండల పరిధిలో ఉన్న అన్ని ఆదివాసీ గూడాలలో కొత్తల పండుగని జరుపుకోవాలని నిర్ణయించారు. ఉమ్మడి మండల కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సెలవు మంజూరు చేయాలని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. .కార్యక్రమంలో పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు , కుంజ నర్సింగ రావు ఆదివాసీ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్, పూనేం సతీష్ లు పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ద్రావిడ ఉద్యమ నిర్మాత, హేతువాది, సంఘసంస్కర్త , జస్టిస్ పార్టీ వ్యవస్థాపకులు పెరియార్ రామస్వామి 145 జయంతి వేడుకలు మంగళవారం మానుకోటలో ఘనంగా నిర్వహించారు నలంద డిగ్రీ కళాశాల మహబూబాబాద్‌లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల ఆవిష్కరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు చాగంటి ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు పార్సందిరామయ్య, చాగంటి ప్రభాకర్, మద్దెల వీరస్వామి, ఇంద్రగంటి, ఐజాక్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డి.ఫిరోజ్, గణేష్‌లు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్లాజా సేవలు అభినందనీయం..
ఎస్సై బి.సతీష్ గౌడ్

నవతెలంగాణ-మరిపెడ

ఆర్‌ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆర్‌ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ముందుగా విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్సైని సన్మానించారు. అనంతరం 2000 మంది భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఎస్ ప్లాజా కార్య నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ తల్లీ విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తొర్రూరు

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మంగళవారం టిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ పార్టీల ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు కర్నె నాగరాజు, ధరావత్ జై సింగ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.కె అంకుష్, కాలు నాయక్, శీలం లింగన్న గౌడ్, తూర్పాటి రవి, మన్నెం రాములు, రాయిశెట్టి వెంకన్న, మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, జనార్దన్ రాజు, దామోదర్ రెడ్డి, పినాకపాణి, పులి వెంకన్న, లేగల వెంకటరెడ్డి, మయూరి వెంకన్న, రమేష్ నాయక్, బచ్చలి సోమన్న, ఆశయ, మాలిక్, గుండాల రంజిత్, బిఆర్ఎస్ పార్టీ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలో విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రంలో సల్వోజు దేవేంద్రాచారి కార్పోరేట్ సంఘం నాయకులు దుర్సోజు అంజనాచారి, రాపాక శ్రీనివాస్‌చారి, అలుగోజు చంద్రశేఖర్‌చారి, కాసోజు శ్రీనివాస్‌చారి, అబ్బనపురి సోమలింగాచారి, పబ్బోజు వెంకటాచారి, అబ్బనపురి బ్రహ్మాచారి, రాపాక సోమేశ్వరచారి, మునిగంటి వినయ్‌కుమార్, కందుకూరి భాస్కర్‌చారి, రాపాక విజయ్ కుమార్, అక్కెర విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు లాప్ టాప్, విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోని హై స్కూల్ పాఠశాలకు ఒక లాప్ టాప్ విద్యార్థులకు స్టడీ చైర్స్ ను అందజేశారు. దాత ఎర్రబెల్లి దిలీప్‌రావు సహకారంతో పాఠశాలకు అందించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగతాయి తెలిపారు. మంగళవారం మేచరాజుపల్లి హై స్కూల్ విద్యార్థులకు స్టడీ చైర్స్ ను మంగళవారం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేచ రాజు పల్లి గ్రామానికి చెందిన దాదా ఎర్రబెల్లి దిలీప్ రావు ఈ పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఈ ఊరు పాఠశాల పేరు ప్రఖ్యాతలు తెచ్చేందుకు తన సొంతంగా ప్రతి సంవత్సరం మేచరాజుపల్లీ పాఠశాలకు రూ.లక్ష ఆర్థిక సహాయంగా అందిస్తున్న ఎర్రబెల్లి దిలీప్‌రావు పాఠశాలకు లాప్ టాప్ విద్యార్థులకు స్టడీ చైర్స్ అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె మంగతాయి తెలిపారు.

సైకిళ్ళు అందించిన కెనరా బ్యాంక్ మేనేజర్

మేష రాజు పల్లి పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు మెరిట్ మార్కులు సాధించి పేరు ప్రఖ్యాతలు నిలబెట్టుకున్న పేద విద్యార్థులకు అన్నారం కెనరా బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్ స్కాలర్‌షిప్ ద్వారా ముగ్గురు విద్యార్థులకు అశ్విని, అంజలి, ఇందు లకు సైకిళ్లను అందించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగతాయి తెలిపారు. ఈకార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం సంపత్ రావు, టీచర్లు శశికుమార్, చాంద్, షాగంటి స్వామి, కరుణాకర్, జనిత, మధుకర్, రాజు, రమేష్, షఫీలు పాల్గొన్నారు.

జన వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర:

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జన వికాస సంస్థ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు సెంటర్ మేనేజర్ వై. రమ, మాజీ సర్పంచ్ పాకనాటి రామకృష్ణా రెడ్డి అన్నారు. మంగళవారం చిన్నవంగర గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జన వికాస ఆధ్వర్యంలో, హన్మకొండ లక్ష్మి నరసింహ హాస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వైద్యాధికారి నిఖత్ ఫాతిమా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ, కోఆర్డినేటర్ సరిత, హాస్పిటల్ సిబ్బంది సుభాష్ పాషా కష్ణవేణి ప్రసన్న కరోబార్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం లో ప్రాణాలు ఒడ్డి పోరాడింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-గార్ల:



తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది ప్రాణాలను అర్పించి నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడింది కమ్యూనిస్టులేనని సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సీపీఐ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తోడేటి కొమురయ్య ఎర్ర జెండాను ఎగురవేశారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు జనార్ధన్, భిక్షమయ్య పిచ్చయ్య, పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..









టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో

మహబూబాబాద్:

మహబూబాబాద్ టీఎన్జీవోస్ భవన్ లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వడ్డే బోయిన శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పమ్మినాగ బ్రహ్మాచారి, జిల్లా కోశాధికారి మైస రోహిత్ కుమాం, జాయింట్ సెక్రెటరీ సురేష్, వాయిస్ ప్రెసిడెంట్ సుభద్ర, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్, నాగరాజు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

మరిపెడ:

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేశారని శ్రీ దుర్గ మండల సమైక్య అధ్యక్షురాలు అజ్మీర వసంత శ్రీనివాస్ నాయక్ అన్నారు. మంగళవారం శ్రీ శక్తి భవనం ముందు ప్రజా పాలన వార్షికోత్సవం లో భాగంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలకు సంక్షేమ పథకాలు అందించి మహిళా ప్రభుత్వంగా గుర్తింపు పొందిందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం రాములు, సీసీలు మంగమ్మ, రుక్మిణి, శ్రీనివాస్, చందు, జానీ మియా, శ్రీదుర్గ మండల సమైక్య ఉపాధ్యక్షురాలు పసుపులేటి శోభ, యాదగిరి ప్రధాన కార్యదర్శి ఎర్ర మంజుల, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మండలంలో..

మరిపెడ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన వార్షికోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ కా తాసిల్దార్ డి.సైదులు తహసీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో పి.విజయ, ఎంపీఓ సోమలనాయక్, సూపరింటెండెంట్ యాకూబ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ వి.విజయచంద్ర, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డీ ఈ నర్సింగ్ నాయక్, ఏఈలు శ్రీనివాస్ నాయక్, సుగుణాకర్, సీనియర్ అసిస్టెంట్ కె.వెంకన్న, జేటి ఓఎం వీరభద్రం, వర్క్ ఇన్స్పెక్టర్ మంగు నాయక్‌లు పాల్గొన్నారు. ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఈఈ సుదర్శన్ రావు, డీఈ లు రాజకుమార్, సంజీవ, ఏఈలు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీఏ లోకనాథ్‌రెడ్డి, ఏఈ పావని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీ కార్యాలయంలో...

మరిపెడ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, వార్డుకౌన్సిలర్లు ఉప్పుల నాగేశ్వరరావు, ఎడెల్లి పరుశురాములు, కిషన్ నాయక్, హతీరామ్ నాయక్, మక్సుద్, భయ్యా భిక్షం, రైతు సంఘం నాయకులు గంట్ల గోవర్ధన్ రెడ్డి, వార్డు ఆఫీసర్ల అధ్యక్షులు గుగ్రాల రాములు, నాయకులు వెంకటనారాయణ, మంగీలాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పిఎసిఎస్ కార్యాలయం ఆవరణంలో చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో నరేష్, డైరెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యాలయాల్లో..

ప్రజాపాలన వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని 44 గ్రామ పచాయతీలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఘనంగా ఎగరవేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తొర్రూరు:

తెలంగాణ ప్రాంతానికి నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డిలతో కలిసి హమ్యా నాయక్, నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, ఎదగాని సోమయ్య, కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము, కోఆప్షన్ సభ్యుడు జలీల్, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, గంజి దేవేందర్ రెడ్డి, బిజ్జాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో.

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జి.శ్రీనివాస్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు.

ఎస్పీ కార్యాలయంలో..

మహబూబాబాద్:

జిల్లా ఎస్పీ కార్యాలయంలోప్రజాపాలన దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అనంతరం జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు అత్యధికంగా మేలు జరిగిందని పీఏసీఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాదరావు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సొసైటీ పరిధిలో సొసైటీ కార్యాలయంలో సెప్టెంబర్ 17న పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పలన దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కల్వకోలను జనార్ధన్‌రాజు, పీఏసీఎస్ సెక్రటరీ వెలుగు మురళి, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుమాధవ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై క్రాంతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు రంగు మురళి, పూర్ణచందర్, సైదులు, శ్రీనివాస్, సుధాకర్, గోపాల్, మహేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వివిధ శాఖల కార్యాలయంలో జండా ఆవష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగాతహసీల్దార్‌కార్యాలయంలో తహసీల్దార్ కోడి చింతల రాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చిర్ర రమేష్ బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు ఐకెపి వెలుగు కార్యాలయంలో ఏపిఎం వర దయ్య స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ శారద, డాక్టర్ నందనాదేవిలు జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని మునిగేలవీడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్న ప్రధానో పాధ్యాయుడు రవీందర్ లు జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపీఓ పద్మ పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు:

సెప్టెంబర్ 17న ప్రజాపాల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ గోలి కోమల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరస్వామి. గూడూరు పోలీస్ స్టేషన్‌లో సిఐ బాబురావు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సీఐ భిక్షపతి. డివిజనల్ అటవీశాఖ కార్యాలయంలో డివి జనల్ అధికారి చంద్రశేఖర్, గూడూరు అటవీ శాఖ కార్యా లయంలో రేంజర్ బానోత్ సురేష్, వ్యవసాయశాఖ కార్యా లయంలో మహమ్మద్ మాలిక్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సూపరింటెండెంట్ వీరన్న., అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాలను ఎగురవేశారు.

కమ్యూనిస్టుల పోరాటాల స్ఫూర్తి కొనసాగిద్దాం





నవతెలంగాణ-మహబూబాబాద్

కమ్యూనిస్టుల పోరాటాల స్ఫూర్తిని కొనసాగిద్దామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మండలం మాదాపూర్ గ్రామంలో జరిగిన తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను ఉద్దేశించి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడారు. కమ్యూనిస్టుల ఆదర్శాలను తీసుకొని ప్రజలు ముందుకు పోవాలని అందుకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సభ్యుడు చేపూరి గణేష్, కందుల సమ్మయ్య, భద్రయ్య బొడ్డు పల్లి బ్రహ్మం, కూరాకుల శ్రీను, దుద్దిళ్ల బ్రహ్మం, లింగయ్య, యాకన్న సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని ఇంటికన్నే గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ మహాసభ ముద్రకోల శ్రీను అధ్యక్షతన జరిగింది.. మహాసభ కు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు. ఎం.పాపారావులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం1946 నుండి1951 వరకు నిజాం నవాబు పాలనలో ఈ ప్రాంతంలో జమీందారులు, దొరలు, భూస్వాములు రజాకార్లు, ప్రజలకు ఎలాంటి హక్కులు లేకుండా, వెట్టిచాకిరి చేయిస్తూ, నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ, నాయకత్వంలో జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి, కదిరే.రాజు, సీనియర్ నాయకులు, పుట్టముత్తయ్య, వేల్పుగొండ సావిత్రి, సోమారపు. ఎల్లయ్యలు పాల్గొన్నారు.

స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
ఎంపీడీవో నర్సింగరావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ-సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు అన్నారు స్వచ్ఛత హీ-సేవా కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నాంచారి మడూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో నర్సింగరావు మాట్లాడారు. మండల వ్యాప్తంగా సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవం మొదలుకొని, అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ-సేవా సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్, ఏపీఓ మధు, పంచాయతీ కార్యదర్శి బానోత్ సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ బంగారి రాము, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి మహిళపై అత్యాచారం చేసిన నిందితుడిని ఉరి తీయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు కంగల సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు దనసరి రాజేష్ హాజరై మాట్లాడుతూ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలానికి చెందిన ఆదివాసి మహిళా పై జరిగిన అత్యాచారం చేసిన దుండగుని ఉరి తీయాలని బాధితురాలికి తగిన వైద్యం అందించి తన కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈసమావేశంలో ఆగబోయిన ప్రశాంత్, ఈసం పాపయ్య, గట్టి కార్తీక్, దాట్ల కళ్యాణ్, తాటి సారయ్య, కంగల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కొత్తగూడ

విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవా మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణులు జెండావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంచర్ల సత్యం, కార్యదర్శి బ్రహ్మం, వెంకట్ నారాయణచారి, రవీంద్రచారి. రాజు, నామోజు కృష్ణ. సత్యం, కష్ణ. రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రాత్రి విధులు వద్దు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ గురుకుల పాఠశాలలో రాత్రివేళలో మహిళా ఉపాధ్యాయులకు విధులు వేయవద్దని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి కోరారు. మంగళవారం టీఎస్ యూటీఎఫ్‌క్యాంపెనింగ్ లో భాగంగా మహాత్మా జ్యోతి పూలే బాయ్స్(మహబూబాబాద్) స్కూల్‌ను సందర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ యొక్క టైం టేబుల్ మార్చాలని,బాయ్స్ రెసిడెన్షియల్ స్కూళ్లలో నైట్ డ్యూటీ మహిళా ఉపాధ్యాయులను కాకుండా జెంట్స్ ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.


ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవంగర:

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్, జలగం ఆనంద్, సోమయ్య వీరయ్య రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

నవతెలంగాణ-గార్ల:



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం వేలాదిమంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసువులు బాసిన తెలంగాణ సాయుధ పోరాటం సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ మాట్లాడారు. భూ స్వాములు, పెత్తందార్లు, నిజాం నవాబు సైన్యాలు గ్రామాలలో చొరబడి అణగారిన వర్గాలకు చెందిన ప్రజల మాన, ప్రాణాలు దోచుకుంటూ ప్రజలను చిత్రహింసలకు గురి చేస్తున్న క్రమంలో ఆంధ్రమహాసభ నాయకత్వంలో కమ్యూనిస్టులతో కలిసి ప్రజలు కులాలు, మతాలకు వ్యతిరేకంగా పోరాడారని నాటి పోరాట స్మృతులను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు శంకర్, గురవయ్య, బజారయ్య, మల్లయ్య, శ్రీను, వెంకన్న, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రావిరాల గ్రామంలో వరద బాధితులకు లోడి సాంఘిక సేవ సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి సహకారంతో 250 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించినట్లు లోడి సాంఘిక సేవా సంస్థ సీనియర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు, కిరణ్‌రెడ్డి, రమేష్‌లు తెలిపారు. మంగళవారం రావిరాల గ్రామంలో శ్రీరామగిరి గ్రామంలో 20 కుటుంబాలకు రావిరాలలో 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులను లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి సహకారంతో అందించారు. ఈకార్యక్రమంలో సిస్టర్ టెస్సిన్‌లోడి, సీనియర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బాలశౌరి, సురేష్, కిరణ్ రెడ్డి, వీరబాబు, రమేష్‌లు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

నవతెలంగాణ-బయ్యారం:

సెప్టెంబర్ 17 ముమ్మాటి విద్రోహ దినమేనని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు రామగిరి భిక్షంలు మాట్లాడారు. పేదలకు పంచిన భూములను భారత ప్రభుత్వం కాపాడుకుండా, పేదల భూములను భూస్వాములకు తిరిగి యిచ్చి పేదలను దగా చేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తుడుం వీరభద్రం, యాకయ్య, నేతకాని రాకేష్, మురళి, కొదుమూరి నాగేశ్వరరావు, పునేష్, రమేష్, వీరబోయిన ఐలయ్య, శేషు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ ప్రజాపంథ ఆధ్వర్యంలో..

సెప్టెంబర్ 17 న పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన బండ్ల కుంట అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులర్పించిసీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాబంద ఆధ్వర్యంలో విద్రోహ దినం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, బయ్యారం సంయుక్త మండల కార్యదర్శిబిల్లకంటి సూర్యం డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, మండల నాయకులు పూజలు లచ్చయ్య, గుగ్రం పూర్ణ, చిన్నం రమేష్, భక్తుల ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్-ములుగు

బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

డీపీవోగా బాధ్యతలు చేపట్టిన దేవరాజుకు నాయకుల సన్మానం..

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా నూతనంగా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన దేవరాజును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవియాదవ్, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి, ఐఎన్టిసి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాఅధ్యక్షుడు బోడ రఘు, గోవిందరావు పేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి, మాజీ ఎంపీటీసీ అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి కి ఘన నివాళి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

సీపీఐ(ఎం) పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నాయకుడు సీతారాం ఏచూరి ఆశయాలకు కట్టుబడి ఉండాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ తెలిపారు..మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో మంగళవారం పార్టీ నాయకుడు యాకూబ్ అధ్యక్షతన ఏచూరి సంతాప సభను నిర్వహించారు. సందర్భంగా ఆయా గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని ఘనంగా సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దావూద్ మాట్లాడుతూ ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో యాకూబ్. చాడ యాదిరెడ్డి. ఎస్.కె అల్లా, నాయిని కృష్ణ. జమాల్. ఎస్కే. ఖాసీం మీరాసాబ్ తదితరులు పాల్గొన్నారు



గోవిందరావుపేట:

సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో కామ్యూనిస్ట్ స్థిత ప్రజ్ఞుడు సీతారం ఏచూరి యొక్క సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ సీతారామ్ ఏచూరి మరణం కామ్యూనిస్ట్ పార్టీ కి తీరని లోటని, అన్ని పార్టీల నాయకుల చేత విలువగల పార్లమెంట్ సభ్యులుగా గుర్తింపు పొందరన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబాశివ, పొదిల్ల చిట్టిబాబు, కొప్పుల రఘుపతి, రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.దావూద్, గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి జాగటి చిన్నా గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, సభ్యులు కవిత పల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మనోభావాలకు కట్టుబడి ఉండాలి

మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటిడిఏ

తెలంగాణ మనోభావాలకు ప్రజలు పార్టీ కార్యకర్తలు అభిమానులు కట్టుబడి ఉండాలని ములుగు మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆమె పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్, అంతటి విజయ నాగరాజు, సుబ్బుల సమ్మయ్య, ఖాజాపాషా, సప్పిడి రాంనర్సయ్య, ధన్నపునేని కిరణ్, మాదరి రామయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడీ లక్ష్మీనారాయణ, బి.బోజారావు, కాళ్ల రామకృష్ణ, శేఖర్, బట్టు రమేష్‌లు పాల్గొన్నారు.



వెంకటాపురం వాజేడు మండలాల అభివృద్ధి కృషి చేస్తా..



జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజెన్సీ ప్రాంతాలైన వెంకటాపురం, వాజేడు మండలాల అభివృద్ధి కృషి చేస్తానని పంచాయితీ రాజ్ శాజీవమంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలో అమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ప్రభుత్వ జూనియర్ కళశాలను ఆమె ప్రాంభించారు. ఆనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానిచాలన్నారు. చదువు నేర్పిన గురువులతో పాటు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. వాజేడు మండలంలోని కొంగాల జలపాతం. బోగత జలపాతాలను పర్యటకంగా అభిటఔద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలోని ఆర్అండ్ బీ

ప్రధాన రహదారి మరమ్మత్తు పనులను రెండు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. మండల కేంద్రంలోని ప్రభత్వ వైద్యశాలను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య శాలలో రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులతో మాట్లాడి వైద్యశాలలో అన్ని రకాల మందులు, సిబ్బంది ఉన్నది లేనిది వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించేదకు కృషి చేస్తామన్నారు. అనంతరం వైద్య సిబ్బంది, వైద్యాధికారులను శాలువాలు కప్పి సన్మానించారు. అమె వెంట మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరామ్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తదితరులు ఉన్నారు.

గిరిజన విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ..

ఉన్నత చదువులకు విద్యార్థులకు చెక్కులు అందజేసిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడానికి ల్యాప్ ట్యాప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ద్వారా ముగ్గురు విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లను అందజేశారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమం దృష్ట్యా ఎంబీబీఎస్, ఐఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం మంగపేట మండలం నడిమి గూడెం గ్రామానికి చెందిన దుబ్బ స్రవంతి, చౌలం



మౌనిక, ఖానాపూర్ మండలం మంగళవారిపేట్ గ్రామం భూక్య సేవికలకు అందజేశారు. అనంతరం గిరిజనులకు టీఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఖానాపూర్ మండలం అశోకనగర్‌కు చెందిన జోగ దేవేందర్, మంగపేట మండలం వాడగూడానికి చెందిన తుర్సా నాగ సాంబయ్య, మంగపేట మండలం చుంచుపల్లికి చెందిన జిగట శ్రీను, ఖానాపురం మండలం మంగళవారిపేటకు చెందిన భూక్య సేవికలకు రూ. 25వేల చొప్పున ఒక్కోక్కరికి చెక్కులను అందజేశారు. తాడ్వాయి మండలం కన్నెపల్లికి చెందిన గొంది రత్నమ్మకు రూ.15వేలు, ఏటూరునాగారం మండలానికి చెందిన తాటి సాంబలక్ష్మి రూ.పదివేలు, మంగపేట మండలం చుంచుపల్లికి చెందిన కోరం కృష్ణకు రూ. 10వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ సూపరింటెండెంట్ శబరీష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్‌జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఇన్‌ఛార్జ్ సంపత్ రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీసత్యపాల్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ వసంత కుమారి, గణాంక అధికారి ఐటీడీఏ ఎం.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సాగునీరు సకాలంలో అందేలా చూస్తా: మంత్రి సీతక్క

మంత్రి కాన్వాయిని అడ్డగించిన గిరిజన రైతులు..

సాగునీళ్లు ఇవ్వాలని మంత్రిని కోరిన మాజీ సర్పంచి నర్సింహా మూర్తి..

నవతెలంగాణ-వెంకటాపురం



పాలెం వాగు ప్రాజెక్ట్ సాగు నీళ్ల బర్లగూడెం గ్రామ పంచాయతీ లోని గిరిజన రైతులకు రావడం లేదని ఎన్నో ఏళ్లుగా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది కూడా ఇప్పటి వరకు నీళ్లు రాకపోవడం తో గిరిజన, గిరిజనేతర రైతులు వేసిన పంటలు ఎండి పోతాయేమోననే భయం తో మనోవేదనకు గురవుతున్నారని మాజీ సర్పంచ్ కొర్స నర్సింహామూర్తి రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి దనసరి అనసూయకు తెలిపారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామంత్రి దనసరి అనసూయ వెంకటాపురం మండలాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకునేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కొర్స నర్సింహా మూర్తి రైతుల తో కలిసి తిరుగు ప్రయాణంలో ఉన్న మంత్రి కాన్వాయిని సుమారు వందమంది రైతులు ఆరుగుంటపల్లి వద్ద ఆపి సాగు నీటి సమస్య గురించి వివరించారు. అందుకు రాష్ట్ర మంత్రి సీతక్క స్పందిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించి సాగు నీళ్ళు సకాలంలో అందేలా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎటువంటి ఆందోళన చెంద వద్దని మంత్రి అన్నారు. ఈకార్యక్రమంలో రైతులు కుంజ పాపారావు, ఇర్ప బాబు, నారాయణ, సమ్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను సమయంలో అధికారుల సేవలు భేష్..

మండల అధికారులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి ఏజెన్సీలో గత ఆగస్టు 30వ తేదీ నుంచి సెప్టెంబర్ 5 వరకు విపరీతంగా కురిసిన భారీ వర్షాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం కృషిచేసిన మండల అధికారులు స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీవో సుమన వాణి, ఎంపీఓ శ్రీధర్ రావు, మండల ప్రత్యేక అధికారి అల్లెం, అప్పయ్య, ఇరిగేషన్ ఆఫీసర్ అరవింద్‌లకు మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్‌ల చేతుల మీదగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ములుగు ఎస్పీ శబరీష్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



బిజినెస్

ఎగుమతుల నేల చూపులు

- పెరిగిన దిగుమతులు
- 10 నెలల గరిష్టానికి వాణిజ్య లోటు



న్యూఢిల్లీ : భారత్ స్వయం సమృద్ధి సాధిస్తోందన్న మోడీ ప్రభుత్వ వర్గాల ప్రకటనలకు.. ఆచరణకు తీవ్ర అంతరం ఉంది. దేశ ఎగుమతులు నేల చూపులు చూస్తోంటే.. మరోవైపు దిగుమతులు ఎగిసిపడటమే ఇందుకు నిదర్శనం. ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ సన్నగిల్లడంతో ప్రస్తుత ఏడాది ఆగస్టులో ఎగుమతులు 9.32 శాతం పతనమై 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. కాగా.. సరుకుల దిగుమతులు మాత్రం 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ఎగమతులు తగ్గడం.. దిగుమతుల పెరగడంతో ఆగస్టులో దేశ వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగి.. 10 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. దీంతో వరుసగా రెండో మాసంలోనూ అత్యధిక వాణిజ్య లోటు చోటు చేసుకున్నట్లయ్యింది. ఇది అధిక విదేశీ చెల్లింపులకు దారి తీయనుంది.


పసిడి దిగుమతులు రెట్టింపు..

"గడిచిన ఆగస్టులో బంగారం దిగుమతులు రెట్టింపై 10.06 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023 ఇదే మాసంలో 4.9 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 మార్చి తర్వాత తొలిసారి బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య లోటు పెద్ద విషయం కాదు. అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలను అగ్ర దేశాలతో పోల్చలేము. విదేశీ మారకం సమస్యలేమీ లేము. ఇది పెద్ద విషయమేమీ కాదు." అని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ భర్త్వల్ పేర్కొన్నారు.

"ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి మేఘాలు నెలకొన్నప్పటికీ రత్నాలు, ఆభరణాలు, పెట్రోలియంయేతర భారత ఎగుమతులు మెరుగ్గానే ఉన్నాయి. ఇది కొంత ఉపశమనం కలిగిస్తోంది. పెట్రోలియం ధరలలో క్షీణత చమురు దిగుమతి బిల్లుకు మంచిది. ఇది ఆగస్టులో 11.01 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. అయితే.. ఇది పెట్రోలియం ఎగుమతుల విలువను దెబ్బతీస్తుంది" అని సునీల్ భర్త్వల్ పేర్కొన్నారు.

మహీంద్రా 'వార్షిక సార్థి అభియాన్'

పుణె: మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్, డ్రైవర్స్ డే 2024ని పురస్కరించుకుని తమ మహీంద్రా సార్థి అభియాన్ ద్వారా ట్రక్ డ్రైవర్ల కుమార్తెల కోసం స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రకటించింది. ట్రక్ డ్రైవర్ల ప్రతిభావంతులైన కుమార్తెలు, పై చదువులు చదివేందుకు తోడ్పడటం ద్వారా వారి జీవితాల్లో పరివర్తన తెచ్చే దిశగా ఈ ప్రాజెక్టు ద్వారా కొంత సహాయం అందించేందుకు మహీంద్రా కట్టుబడి ఉంది. ఎంపికైన అభ్యర్థులకు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడంతోపాటు రూ.10,000 స్కాలర్‌షిప్తో సత్కరించే ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మొట్టమొదటి కమర్షియల్ వాహనాల తయారీ సంస్థ మహీంద్రా. 2014లో ప్రారంభమైన మహీంద్రా సార్థి అభియాన్ కింద ట్రక్ డ్రైవర్ల కమ్యూనిటీ శ్రేయస్సుకు తోడ్పడే దిశగా మహీంద్రా ట్రక్ అండ్ డివిజన్ చేస్తున్న కృషిలో ఇది మరొక మైలురాయి.



గ్రాసియాను వినియోగించిన 98% మిరప రైతులు

హైదరాబాద్: మిరప పంటల కోసం 98% మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన



చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ (జీఏవీఎల్) వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57% మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. "మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది, రైతులు గ్రాసియాను ముందుగానే ఉప యోగించడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తు న్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులులో 71% మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ వారి గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్గా ఇది పునరు ద్ఘాటిస్తుంది" అని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎస్.కె అన్నారు.

'నా పాత్రకు మానస శర్మ ఒక సజీవ ఉదాహరణ'

హైదరాబాద్: సోనీ లివ్లో సరికొత్త విడుదల 'బెంచ్ లైఫ్' ఒక ఉద్యోగి కార్పొరేట్ జీవితాన్ని సరికొత్తగా చూపించేందుకు వాగ్దానం చేస్తోంది. ఇది ఏ యాక్టివ్ ప్రాజెక్ట్ లేని ఉద్యోగి బెంచ్గా పిలవబడే ఐటి ప్రపంచంలో అంతగా తెలియని వాస్తవాల కథనాన్ని అందిస్తుంది. దీంట్లో బాలు, మీనాక్షి, ఇషా, రవి ప్రతి ఒక్కరి పాత్ర కూడా తమ క్యారెక్టర్ మార్పు చెందే విధానంతో కథాంశానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది. అలాంటి మార్పు మీనాక్షిని కూడా అనుసరిస్తుంది. ఆమె దర్శకురాలు కావాలనుకుంది, కానీ కార్పొరేట్ లూప్లో చిక్కుకుంది. ప్రతిభావంతులైన నటి రితికా సింగ్ ఈ పాత్రను పోషించారు. ఇటీవల తన పాత్ర వెనుక ఉన్న అసలు ప్రేరణను ఆమె వెల్లడించారు. "బెంచ్ లైఫ్లో నా పాత్ర పరివర్తన మా దర్శకురాలు మానసా శర్మ నిజ జీవిత కథ. ఆమె నా ముందు ప్రత్యక్ష ఉదాహరణ. ఆమె సాఫ్ట్వేర్ ఇంజనీర్ నుండి తన స్వంత సిరీస్‌కి దర్శ కత్వం వహించడం చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. సామాజిక నిబంధనలు, అంచనాలను ధిక్కరించడానికి, నిజంగా వారు ఉండాలనుకుం టున్నట్లుగా ఉండటానికి ఎంతో ధైర్యం కావాలి. బెంచ్ లైఫ్లో ఆ పాత్రను పోషించినందుకు నేను చాలా సంతోషించాను" అని అన్నారు.

కన్స్యూమర్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ని లాంచ్ చేసిన ప్రపంచ అవకాడో సంస్థ

హైదరాబాద్: ప్రపంచ అవకాడో సంస్థ (డబ్ల్యూఏఓ) లాభాపేక్ష లేనటువంటి సంస్థ. ఇందులో ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి అవకాడో ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు, దిగుమతిదారులు ఉన్నారు. దీన్ని 2016లో ఏర్పాటు చేశారు. భారతదేశ మార్కెట్ లోకి దక్షిణాఫ్రికాలో పండించిన అవకాడోలను అనుమతించడం పట్ల సౌత్ ఆఫ్రికన్ అవకాడో గ్రోయర్స్ అసోసియేషన్ (ఎస్ఏఏజీ ఏ) సీఈఓ డెరెక్ డాన్ కిన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత చరిత్ర చూస్తే తమ దేశం నుంచి అవకాడోలు ప్రధానంగా యూరోప్ అండ్ యునైటెడ్ కింగ్ డమ్ లకు ఎక్కువగా ఎగుమతి అవుతాయన్నారు. ఇంకా చెప్పాలంటే మేం పండించే 95 శాతం పంట ఈ ప్రాంతాలకే ఎగుమతి అవుతుం దన్నారు. అయితే ఈ మధ్యకాలంలో తమ దిగుబడి బాగా పెరిగింది. దీంతో తాము తమ ఎగు మతిని భారతదేశానికి కూడా విస్తరించాలని అనుకుం టు న్నామన్నారు. డబ్ల్యూఏఓ చైర్మన్ జాక్ బార్డ్ మాట్లా డుతూ... ప్రపంచ అవకాడో సంస్థ తమ ప్రచారాన్ని మరోసారి ముమ్మరంగా నిర్వహించేలా సిద్ధమైనందు కు తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. 2023లో తాము ఇక్కడ నిర్వహించిన ప్రచారం తమకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. అన్నింటికి మించి తమ వ్యాపారం మరింత పెరిగేలా చేసిందన్నారు. తాము ఇక్కడ ఉన్నందుకు, తమ వ్యాపారాన్ని మరింతగా పెంచుకుంటున్నందనుకు చాలా సంతోషించాల్సిన సమయమన్నారు. సహజ పోషకాలు, ప్రతీ ఒక్కరూ తినగలిగినటువంటి పండు అయిన అవకాడో.. నేటి ప్రపంచంలో ప్రతీ ఒక్కరి ఆహారంలో భాగమయ్యా యన్నారు. తాము భారతదేశంలో అవకాడోకు పెరుగుతున్న డిమాండ్ ను ముందే గుర్తించామన్నారు.

ప్రజా తీర్పే ఫైనల్

చెప్పినట్టుగానే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇకపై ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నారు. గతంలో మాదిరిగానే మరోసారి వారి ఆశీస్సులు తనకు లభిస్తాయని విశ్వసిస్తున్నారు. ప్రజలే అంతిమ నిర్ణేతలని భావిస్తున్న కేజ్రీవాల్ తనపై పడిన అవినీతి మరకను తుడిచేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పనిలో పనిగా తన ప్రతిష్టను దెబ్బతీస్తున్న బీజేపీ దుష్ట పన్నాగాలను ఎండగట్టి రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. తాను నిజాయితీపరుడినని నమ్మితేనే ఓటు వేసి ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోబెట్టాలని ప్రజలను కోరబోతున్నారు.



బీజేపీ దాడిని తిప్పికొట్టడం...
నిజాయితీ నిరూపించుకోవడం
ఇదే కేజ్రీవాల్ ద్విముఖ వ్యూహం
దశాబ్ద కాలంలో రెండోసారి సీఎం పదవికి రాజీనామా

న్యూఢిల్లీ : ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం ఇది రెండోసారి. పదేండ్ల క్రితం... 2014 ఫిబ్రవరిలో కూడా ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పుడు ఆప్ ప్రభుత్వం కేవలం 49 రోజులు మాత్రమే అధికారంలో ఉంది. మద్యం పాలసీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన కొద్ది రోజులకే కేజ్రీవాల్ ఇప్పుడు మరోసారి పదవిని త్యజించారు. ఢిల్లీ శాసనసభకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆప్ చేతిలో ఇప్పటికే రెండుసార్లు భంగపడిన బీజేపీ, ఈసారి ఎలాగైనా అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఎత్తుగడలు పన్నుతోంది. అందులో భాగంగానే కేజ్రీవాల్‌పై పలు అవినీతి ఆరోపణలు చేసింది. కేజ్రీని అవినీతిపరుడిగా చిత్రీకరించి ఆయన ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తోంది.

కేజ్రీవాల్‌కు ఈడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు సంస్థ పక్షపాత పూరితంగా వ్యవహరిస్తోందని అక్షింతలు వేసింది. సుప్రీంకోర్టు కూడా ఆయనకు బెయిల్ ఇస్తూ పంజరంలో చిలుకలా వ్యవహరించవద్దని సీబీఐకి చురక వేసింది. 'కేజ్రీవాల్ డబ్బు సంపాదించడానికి రాజకీయాల్లోకి రాలేదు. ఆయన గౌరవం పొందారు' అని ఆప్ ప్రధాన జాతీయ సలహాదారు ప్రియాంక కక్కర్ వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ ఇమేజ్‌ను బీజేపీ దెబ్బతీస్తోందని, అందుకే తిరిగి ఢిల్లీ ప్రజల వద్దకు వెళ్లి తాను నిజాయితీపరుడిని అయితేనే తిరిగి ఎన్నుకోండని కోరతారని తెలిపారు.

నిజాయితీపరుడినని భావిస్తేనే...

సుప్రీంకోర్టు నుంచి బెయిల్ పొందిన తర్వాత కేజ్రీవాల్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'సుప్రీంకోర్టు విధించిన ఆంక్షల కారణంగా మనం పని చేయలేమని కొందరు వ్యక్తులు భావిస్తున్నారు. మనపై ఆంక్షలు పెట్టడానికి అందివచ్చిన ఏ అవకాశాన్నీ వారు వదలడం లేదు. నేను నిజాయితీపరుడినని మీరు అనుకుంటే పెద్ద సంఖ్యలో నాకు ఓటు వేయండి. ఎన్నికైన తర్వాతే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటాను' అని చెప్పారు. ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నప్పటికీ మహారాష్ట్రతో పాటే నవంబరులో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ సోమవారం సమావేశమై తదుపరి ముఖ్యమంత్రిని ఎన్నుకునే విషయంపై చర్చించింది. మంగళవారం జరిగిన ఆప్ శాసనసభాపక్షం సమావేశంలో విద్యాశాఖ మంత్రి అతిషిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.

ఒకే దెబ్బకు రెండు పిట్టలు

అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన తనకు, ఆప్‌కు కళంకాన్ని ఆపాదించి పార్టీ నేతలను జైలుకు పంపారని కేజ్రీవాల్ ప్రజలకు వివరించబోతున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలను ఆయన రిఫరెండంగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం వెనుక కేజ్రీవాల్ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఒక వైపు బీజేపీ దాడిని తిప్పికొట్టడంతో పాటు మరోవైపు ఆ పార్టీ ఆరోపణలతో దెబ్బతిన్న తన ఇమేజ్‌ను పునరుద్ధరించుకోవడమే లక్ష్యంగా కేజ్రీవాల్ అడుగులు వేస్తున్నారు.

ఇక ప్రజాక్షేత్రంలో...

జైలులో ఉన్నప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేయాలని బీజేపీ పదే పదే డిమాండ్ చేసింది. అయినప్పటికీ ఆయన పదవిలో కొనసాగారు. జైలులో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయని ఆప్ అభిప్రాయపడింది. జైలులో ఉన్నప్పుడేమో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు ఆ పని చేస్తే అదో స్టంట్ అంటున్నారని కక్కర్ మండిపడ్డారు. మద్యం పాలసీ కేసులో అరెస్టయిన మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఇదివరకే బెయిల్ పొందారు. రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌కు కూడా బెయిల్ వచ్చింది. ఇప్పుడు కేజ్రీవాల్ కూడా బయటకు రావడంతో ఆప్ నేతలంతా ప్రజల వద్దకు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు.

అగ్నిపరీక్షే

జన్ లోక్‌పాల్ బిల్లును ప్రవేశపెట్టలేకపోవడంతో 2014 ఫిబ్రవరిలో కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పుడు ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించారు. 2015లో జరిగిన ఎన్నికల్లో ఆప్ అఖండ విజయం సాధించింది. శాసనసభలోని మొత్తం 70 స్థానాలలో ఏకంగా 67 సీట్లను గెలుచుకుంది. బీజేపీని చీపిరితో ఊడ్చిపారేసి కేవలం మూడు స్థానాలకే పరిమితం చేసింది. 2020లో జరిగిన ఎన్నికల్లోనూ ఆప్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టి 62 స్థానాలు అందించారు. బీజేపీకి మరోసారి నిరాశే ఎదురైంది. ఆ పార్టీ ఎనిమిది స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. ఇప్పుడు కేజ్రీవాల్, ఆయన ప్రభుత్వ పనితీరుపై ప్రజలు మరోసారి తీర్పు ఇవ్వబోతున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. మొత్తం ఏడు స్థానాలనూ బీజేపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో రాబోయే శాసనసభ ఎన్నికలు ఆప్‌కు అగ్నిపరీక్షేనని చెప్పాలి.

బీజేపీని ఊరిస్తున్న అధికార పీఠం

బీజేపీ విషయానికి వస్తే.. మూడు దశాబ్దాలుగా రాజధానిలో ఆ పార్టీకి భంగపాటు తప్పడం లేదు. అధికారం అందని ద్రాక్షగానే ఊరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాలు సాధిస్తున్నప్పటికీ శాసనసభ వద్దకు వచ్చేసరికి ప్రజలు ఆప్‌కే పట్టం కడుతున్నారు. తనపై పడిన అవినీతి మరకను చెరిపేసుకోవడానికి శాసనసభ ఎన్నికలను కేజ్రీవాల్ అవకాశంగా తీసుకుంటున్నారు. ముందుగానే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడం ద్వారా తన విశ్వసనీయతను పునరుద్ధరించుకోవడానికి ఆయన మరోసారి ప్రజల వైపు చూస్తున్నారు.

గాజాలో 11 నెలల్లో 11వేల మంది విద్యార్థులు మృతి

గాజా : గత 11మాసాలకు పైగా గాజాలో, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న ఊచకోతలో 11వేల మందికి పైగా విద్యార్థులు మరణించారని పాలస్తీనా విద్యా మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉత్తర గాజాలో అనేక స్కూళ్లు నేలమట్టమయ్యాయి. వీటిలో ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్న పాఠశాలలు అనేకం వున్నాయి. ఆ ప్రాంతంలో 9 స్కూళ్ళు పూర్తిగా ధ్వంసం కాగా, మరో మూడు స్కూళ్ళు పాక్షికంగా ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఈ స్కూళ్ళలో ఎక్కువగా శరణార్థులు తలదాచుకున్నారు. దాదాపు 600కి పైగా నిర్వాసిత కుటుంబాలు ఈ స్కూళ్ళలో జీవిస్తున్నాయి. సెంట్రల్ గాజాలోని బురెజి శరణార్థ శిబిరంపై ఇజ్రాయిల్ బలగాలు బాంబు దాడి జరపడంతో ఏడుగురు మరణించగా, అనేకమంది శిధిలాల్లో చిక్కుకుపోయారని సహాయక కార్యకర్తలు తెలిపారు. వెస్ట్ బ్యాంక్‌లో 30మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈజిప్ట్‌లో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో ఆయన గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు జరుగుతున్న కృషిని చర్చించనున్నారు. ఇప్పటివరకు గాజాలో 41,252మంది మరణించగా, 95,497మంది గాయపడ్డారు. గాజాలో కొనసాగుతున్న మారణహెూమాన్ని అంతర్జాతీయ మీడియా దృష్టికి రానివ్వకుండా పూర్తిగా బహిష్కరించడంపై జర్మనీ



తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇటీవలి చరిత్రలో ఇలాంటి ఉదంతాలు అనూహ్యమైనవని పేర్కొంది. గాజా నుండి రిపోర్టింగ్ చేయడానికి జర్మన్ మీడియాను అనుమతించాల్సిందిగాక ఓరింది. ఈ మేరకు పలు వార్తా పత్రికలు, సంస్థలు, బ్రాడ్‌కాస్టర్లు బహిరంగ లేఖ రాశాయి. రాఫా సరిహద్దు గుండా గాజాలోకి వెళ్లడానికి అనుమతించాల్సిందిగా ఈజిప్టును కూడా వారు కోరారు.

బెంబేలెత్తిస్తున్న బియ్యం ధరలు

సన్న రకం క్వింటాలు రూ.5,300 పైనే • రెండు వారాల్లో రూ.200 పెరుగుదల

కృష్ణా : మార్కెట్లో బియ్యం ధర చూస్తే గుండె గుభిల్లుమంటోంది. సన్న బియ్యం ధర వారం రోజుల వ్యవధిలోనే అమాంతం పెరిగి క్వింటాలు ధర రూ.5,300కు చేరింది. ఆర్ఎస్ఆర్ ధాన్యం మార్కెట్లో అవసరమైన స్థాయిలో అందుబాటులో లేకపోవడం, వరదలు, భారీ వర్షాలకు వరి పంటకు నష్టం వాటిల్లిందనే సాకుతో హోల్‌సేల్ మార్కెట్లో ధరలు పెంచారని చిల్లర వర్తకులు చెబుతున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలులేని అన్ సీజన్లోనూ గతంలో ఎన్నడూ లేనివిధంగా బియ్యం ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మేలో కిలో బిపిటి బియ్యం రూ.45, ఆర్ఎస్ఆర్ రూ.46, హెచ్ఎంటి రూ.54లకు విక్రయించారు. మేతో పోలిస్తే బిపిటి, ఆర్ఎస్ఆర్ బియ్యం కిలో రూ.7, హెచ్ఎంటి రూ.14 పెరిగింది. సెప్టెంబర్ ఒకటో తేదీన బిపిటి 5204 (కర్నూలు సోనా, సాంబ మసూరి) క్వింటాలు బియ్యం ధర మార్కెట్లో రూ.5,100 ఉంది. ఏడో తేదీకి రూ.5,200కు, 15వ తేదీకి రూ.5,300కు చేరింది. ఆర్ఎస్ఆర్ రూ.5,300 నుంచి రూ.5,500కు పెరిగింది. హెచ్ఎంటి బియ్యాన్ని ఆగస్టు మొదటి వారంలో రిటైల్‌గా రూ.6,200కు విక్రయించారు. తాజాగా రూ.6,800 వరకు విక్రయిస్తున్నారు. ధరలు



పెరగడం ద్వారా వ్యాపారులకు మాత్రమే ప్రయోజనం చేకూరింది. పెరిగిన ధర రైతులకు దక్కడం లేదు. గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారు. ఆకాశాన్ని అంటుతున్న ధరల వల్ల వినియోగదారులపై మోయలేని భారం పడుతోంది. కేంద్రప్రభుత్వం 25 కిలోలలోపు బియ్యం సంచులపై జిఎస్‌టి విధించింది. ఈ నేపథ్యంలో మార్కెట్లో ఎక్కువగా 26 కిలోల బస్తాలను విక్రయిస్తున్నారు. చిన్న కుటుంబాలు గాయత్రి, లలిత తదితర కంపెనీల పది కిలోల సంచులకు కొనుగోలు చేస్తున్నాయి. అదనంగా రూ.35 జిఎస్‌టి చెల్లించాల్సి వస్తోంది.

కుటుంబాలపై భారం

కృష్ణా జిల్లాలో సగటున 3.50 లక్షల కుటుంబాలు సన్నబియ్యం వినియోగిస్తున్నాయి. రేషన్ దుకాణాల్లో ఇస్తున్న బియ్యాన్ని కొందరు దోసెలు, బియ్యపు పిండి వంటకాలకు వినియోగిస్తున్నారు. చుట్టాలొచ్చినప్పుడు లేదా పండగలు పబ్బాలు, ఫంక్షన్లకు మాత్రమే సన్నబియ్యాన్ని సామాన్యులు వాడుతుంటారు. వాటి ధరలు వీరికి అందుబాటులో లేవు. సెప్టెంబర్ మొదటి వారంతో పోలిస్తే పెరిగిన ధరలతో వినియోగదారులపై రూ.1.80 కోట్ల భారం అదనంగా పడింది.


బిపిటి ధాన్యానికి డిమాండ్

కృష్ణా జిల్లా కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ, కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, గూడూరు తదితర మండలాల్లో బిపిటి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో బిపిటిలను సేకరించడానికి అవకాశం కల్పించలేదు. ఈ తరహా ధాన్యానికి మద్దతు ధర కన్నా ఎక్కువగా ధర పలుకుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు పంట పెట్టుబడి అవసరాలకు ఏప్రిల్, మేల్లో ఎక్కువమంది రైతులు బిపిటి ధాన్యం విక్రయించుకుంటారు. 75 కిలోల బస్తాను వ్యాపారులు సగటున రూ.1800కు కొనుగోలు చేశారు. మార్కెట్ యార్డు గొడౌన్లలో వ్యాపారులు లారీల కొద్దీ నిల్వ ఉంచారు. బిపిటి ధాన్యం నిల్వలు రైతుల దగ్గర పెద్దగా లేవు. తాజాగా బస్తా రూ.2,300కు ధర చేరుకుంది. రైతులకు ఒక్కో బస్తాపై సగటున రూ.500 వరకు నష్టపోయారు.

విశాఖ స్టీల్ ప్రయివేటుపరం కానివ్వం

- వేల కోట్లు నష్టాలు వస్తే ఎవరూ ఆదుకోరు: ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు

అమరావతి : విశాఖ స్టీలు ప్లాంటును ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటుపరం కాకుండా కాపాడుకుంటామని, ఉక్కుఫ్యాక్టరీ రాష్ట్రానికి సెంటిమెంటని, వాజ్‌పేయి హయాంలోనూ తాము అదనపు నిధులు ఇచ్చి ఆదుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విశాఖ స్టీలుపై మాట్లాడారు. ఇటీవల కేంద్ర ఉక్కుశాఖ మంత్రితో దీనిపై సమావేశం జరిగిందని తెలిపారు. కొంత డబ్బు విడుదల చేసి ప్లాంటును నిర్వహించేం దుకు కేంద్ర స్టీలు మంత్రిత్వశాఖ ముందుకు పోతోందని తెలిపారు. శాశ్వతంగా దాన్ని లాభాల బాట పట్టించు కోవాల్సిన బాధ్యత రాష్ట్రంపై ఉందని, దీన్ని కూడా ఉద్యోగులు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఆలోచించాలని సూచించారు. అదే సమయంలో దేశంలో ప్రయివేటు ప్లాంట్లు బాగున్నాయని, మంచి ప్లాంటయిన విశాఖ స్టీలు మాత్రం నష్టాల పాలవుతోందని, ఇలా ఎందుకు జరుగుతుందో యాజమాన్యం ఆలోచించు కోవాలని అన్నారు. ముఖ్యమంత్రిగా తాను కూడా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అదే సమయంలో వేలకోట్లు నష్టం వస్తే ఎవరో ఒకరు ఆదుకుంటారంటే అది అవివేకమని తెలిపారు. లాభాల బాట పట్టించేందుకు కష్టపడాలని, తెలివి తేటలు ఉపయోగించాలని అన్నారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదాన్ని నిలబెట్టాలంటే అందరిలోనూ మార్పు రావాలని తెలిపారు. ఆ ప్లాంటు రాష్ట్రంలోనే పెద్దదని, ఒక సెంటిమెంటని ముఖ్యమంత్రి అన్నారు. అలాగని ప్రతిరోజూ సెంటిమెంటు అని కూర్చుంటే సహకరించే వారు ఉండరని, ఒకటి, రెండుసార్లు అంటే ఫర్వాలేదని పేర్కొన్నారు. అనునిత్యం అదే మాట్లాడటం కరెక్టు కాదనీ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాంటును ప్రయివేటుపరం కాకుండా కాపాడుకునేందుకు సర్వవిధాలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఒక్కసారి



కూడా ప్రయివేటుపరం కాకుండా ఆపాలని కేంద్రాన్ని కోరని వైసిపి నాయకులు ఇప్పుడు రెచ్చగొట్టి శవాల ముందు చలికాచుకునే పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాంటు రక్షణ కోసం తాను ప్రతిపక్షంలో ఉండగా ఢిల్లీ వెళితూ రావాలని కోరితే ఎవరూ స్పందించలేదని తెలిపారు. ఏమి చెప్పినా ప్రజలు నమ్ముతారనే ఆలోచనతో వైసిపి నాయకులు ఉన్నారని, అటువంటి రోజులు పోయాయని తెలిపారు. మొన్నటి వరకూ అధికారంలో ఉండి ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. విశాఖపట్నం స్టీలు ప్లాంటును బాధ్యతో ఎలా కాపాడుకోవాలో అలా కాపాడుకుం టామని తెలిపారు. విశాఖ తెలుగుదేశం పార్టీకి ఎన్‌డిఎ కి గట్టి కేంద్రమనీ అన్నారు. అటువంటి చోట్ల ప్లాంటును కాపాడుకోవడం తమ బాధ్యతని వివరించారు.

ఆస్తులు ప్రకటించారు... కానీ డిక్లరేషన్లు లేవు

- 'స్వచ్ఛందం' అనే వెసులుబాటే కారణం
- 33 మంది జడ్జిల్లో సమాచారమిచ్చింది 27మందే

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో ప్రస్తుతం 33 మంది న్యాయమూర్తులు ఉండగా వారిలో 27 మంది తమ ఆస్తులు, అప్పుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి అందజేశారు. ఆస్తుల వివరాలు వెల్లడించిన న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైటులో విడుదల చేశారు. అయితే వారి డిక్లరేషన్లు మాత్రం అందులో లేవు. సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తులు తమ ఆస్తులు, అప్పులను విధిగా వెల్లడించేలా ఓ చట్టం తీసుకురావాలని ఏడాది క్రితం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, న్యాయం-చట్టంపై ఏర్పడిన పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది.

సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైటును గత నెలలో అప్‌డేట్ చేశారు. అందులో ఆస్తులను వెల్లడించిన న్యాయమూర్తుల సమాచారం ఉంది. కొన్ని నెలల క్రితం వరకూ సుప్రీంకోర్టుకు చెందిన 55 మంది మాజీ న్యాయమూర్తుల డిక్లరేషన్లు పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే సిట్టింగ్ న్యాయమూర్తులవి మాత్రం కన్పించలేదు. దీనిపై 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక సుప్రీంకోర్టు అధికారిని సంప్రదించగా వెబ్‌సైటులో ఆగస్టు 7న మార్పులు చేశారని తెలిపారు. 'పదవి నుంచి వైదొలిగిన వారి పేర్లను తొలగించడం జరిగింది. ఎవరైనా న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరిస్తే ఆస్తుల డిక్లరేషన్ తీసుకొని దానికి సంబంధించిన రికార్డును సుప్రీంకోర్టు కార్యాలయం నిర్వహిస్తుంది. అయితే వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం అనేది పూర్తిగా స్వచ్ఛందంగా జరిగే పని' అని వివరించారు.

ఆస్తులు ప్రకటించింది వీరే

సుప్రీంకోర్టు వెబ్‌సైట్ ప్రకారం ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయ్, సూర్యకాంత్, హృషీకేశ్ రాయ్, అభయ్ ఎస్ ఓకా, విక్రమ్ నాథ్, జేకే మహేశ్వరి, బీవీ నాగరత్న, ఎంఎం సుంద్రేష్, బేలా ఎం త్రివేది, పీఎస్ నరసింహ, సుధాన్షు ధూలియా, జేబీ పార్దివాలా, దీపాంకర్ దత్తా, పంకజ్ మిట్టల్, సంజయ్ కరోల్, సంజయ్ కుమార్, అహ్సనుద్దీన్ అమానుల్లా, మనోజ్ మిశ్రా, అరవింద్ కుమార్, కేవీ విశ్వనాథన్, ఉజ్జల్ భూయాన్, ఎస్.వెంకటనారాయణ భట్టి, అగస్టీన్ జార్జ్ మసీ, సందీప్ మెహతా, ప్రసన్న బలచంద్ర వరాలే తమ ఆస్తులు ప్రకటించారు.

స్వచ్ఛందమే...

2022-24 కాలానికి ఆస్తులు ప్రకటించని న్యాయమూర్తుల వివరాలు అందజేయాలంటూ గతేడాది ఆగస్టు 28న 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఆర్‌టీఐ ద్వారా దరఖాస్తు చేసింది. అయితే ఈ సమాచారానికి చట్టం కింద మినహాయింపు ఉన్నదని సమాధానం వచ్చింది. దీనిపై ఫస్ట్ అప్పీలెట్ అథారిటీలో అప్పీలు చేయగా సమాధానం సరిగానే ఉన్నదని రూలింగ్ ఇచ్చింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను కోర్టు వెబ్‌సైటులో ప్రకటించవచ్చునని 2009 సెప్టెంబర్ 9న ఫుల్ బెంచ్ రూలింగ్ ఇచ్చింది. దాని ప్రకారం కొందరు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైటులో ఉంచారు. అయితే 2018 మార్చి 31 తర్వాత ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పారు.

సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత సర్వీసు అధికారులు, సుప్రీంకోర్టు-హైకోర్టుల న్యాయమూర్తులు తమ ఆస్తులను విధిగా బహిర్గతం చేయాలని గతేడాది డిసెంబర్ 11న బీజేపీ ఎంపీ, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ దివంగత సుశీల్ కుమార్ మోడీ చెప్పారు. 2019 నవంబర్ 13న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంది.

జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఆ బెంచ్‌లో ఎన్‌వీ రమణ, డీవై చంద్రచూడ్, దీపక్ గుప్తా, సంజయ్ ఖన్నా సభ్యులు. 'ఆర్‌టీఐ చట్టం ప్రకారం భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం పబ్లిక్ అథారిటీ, న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి ఆ కార్యాలయాన్ని ఓ సాధనంగా ఉపయోగించుకోవడాన్ని అనుమతించకూడదు' అని సుప్రీంకోర్టు బెంచ్ స్పష్టం చేసింది.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 1,031 మంది పోటీ

చండీగఢ్ : అక్టోబర్ 5న జరిగే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 1,031 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 1,559 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే పరిశీలన తరువాత వీటిలో 1,221 మంది నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని అధికారులు గుర్తించారు. అయితే సోమవారం ఉపసంహరణ గడువు పూర్తయ్యే నాటికి వీరిలో 190 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. హర్యానాలో ఈ నెల 5 నుంచి 12 వరకూ నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు ఉండగా, 13వ తేదీన నామినేషన్లు పరిశీలించారు.